తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

బుధవారం
5 ఆగస్టు 2026

పేజీలు - 18




# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచాలి

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

రామకృష్ణాపూర్, ఆగస్టు 04(జనంసాక్షి): జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలలో వేగం పెంచి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందేలా సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార , గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.

వార్త మెయిన్ 3లో

# ఇసుక లారీలతో ట్రాఫిక్ అంతరాయం



- భారీ ట్రాఫిక్ తో స్థంభించిన జనజీవనం

మంగపేట, ఆగస్టు 04(జనంసాక్షి) : మండలంలోని రాజుపేట నుండి చుంచుపల్లి వరకు గల ప్రధాన రహదారి ఇసుక లారీలపై వందలాది లారీలు ఒక్కసారిగా రోడ్డుపై నిలవడంతో భారీ ట్రాఫిక్ ఏర్పడి వాహనదారులకు అంతరాయం కలిగింది. ఇసుక లారీలు నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపైనే బారులు తీరి నిలుపుతున్న కారణంగా ఈ ప్రాంతంలో నిత్యం నరకయాతన కనిపిస్తోంది. గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వార్త మెయిన్ 7లో

## గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్య మెరుగుదల, తాగునీటి వసతుల కల్పనకు

# నిధులు మంజూరు చేయాలి

- మంత్రి సీతక్కని కోరిన సర్పంచ్ కాకులమర్రి శ్రీలత



ఏటూరు నాగారం, ఆగస్టు 04(జనంసాక్షి) : మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో మౌలిక వసతులు, పారిశుద్ధ్య నిర్వహణ మరియు తాగునీటి సరఫరాను మరింత మెరుగుపరచాలని కోరుతూ గ్రామ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి అనసూయ సీతక్క కి వినతిపత్రాలు సమర్పించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సంక్షేమం కోసం చెత్త సేకరణ ఏటూరునాగారంలో పెరుగుతున్న జనాభా మరియు పారిశుద్ధ్య అవసరాల దృష్ట్యా ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ నిమిత్తం (2) రెండు కొత్త ట్రాక్టర్లు (ట్రాలీలతో సహా) కొనుగోలు చేయడానికి ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలని కోరారు. పంచాయతీలో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ మరియు ఇతర అత్యవసర సేవల నిమిత్తం అదనంగా 3 మంది మల్టీ పర్పస్ వర్కర్స్ సిబ్బందిని నియమించుకొనుటకు ప్రభుత్వ అనుమతి కోరారు.

పారిశుద్ధ్యం మరియు త్రాగునీరు: గ్రామంలో మురుగు కాలువల నిర్మాణం, డ్రైనేజ్ పూడికతీత పనులు, త్రాగునీటి ట్యాంకులు మరియు పైప్‌లైన్ల ద్వారా ప్రజలకు సురక్షితమైన తాగునీరు నిరంతరం అందేలా తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, తగిన నిధులు మరియు అనుమతులు మంజూరు చేసి ఏటూరునాగారాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దాలని సర్పంచ్ కోరారు.



# వ్యక్తి ఆత్మహత్యాయత్నం

## కాపాడిన మడికొండ పోలీసులు..!

**కాజీపేట ఆగస్టు 4 (జనం సాక్షి) :** మడికొండ పోలీసుల అప్రమత్తతతో ఓ వ్యక్తి ప్రాణాలు నిలిచిన ఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. సమయస్ఫూర్తితో స్పందించిన పోలీసులు మంటలను అదుపులోకి తెచ్చి తీవ్ర గాయాలతో ఉన్న వ్యక్తిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆగస్టు మంగళవారం రోజున 4న సాయంత్రం సుమారు 6:45 గంటలకు మడికొండ పెట్రోకార్ సిబ్బంది కానిస్టేబుళ్లు సంపత్, గోవర్ధన్ అమ్మవారిపేట ఎక్స్‌రోడ్డు సమీపంలోని శ్రీ సాయినాథ్ వెంచర్ వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో కరీమాబాద్‌కు చెందిన మెరుగుపవన్ (తండ్రి: కైలాసం) అనే వ్యక్తి ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీన్ని గమనించిన పోలీసులు వెంటనే మంటలను ఆర్పేందుకు ప్రయత్నించడంతో పాటు మడికొండ ఇన్‌స్పెక్టర్ పులియాల కిషన్‌కు సమాచారం అందించారు. వెంటనే సీఐ పుల్యాల కిషన్, ఎస్ఐ రాజబాబు, ఏఎస్ఐ మహిపాల్ రెడ్డి ఇతర సిబ్బందితో కలిసి ఘటనాస్థలికి చేరుకుని తీవ్రంగా గాయపడిన వ్యక్తిని రక్షించారు. అనంతరం 108 అంబులెన్స్ ద్వారా బాధితుడిని మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. పోలీసుల సమయోచిత చర్యతో ఓ వ్యక్తి ప్రాణాలు కాపాడగలిగామని స్థానికులు పేర్కొంటూ మడికొండ సీఐతో పాటు పోలీసు సిబ్బందిని అభినందించారు.

# శాయంపేట మండల పరిధిలో జోరుగా బెల్ట్ షాపుల దందా



శాయంపేట ,ఆగస్టు 4 (జనం సాక్షి ) శాయంపేట మండల పరిధిలోని గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాప్‌లలో అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని గత కొన్ని రోజులుగా శాయంపేట మండలంలో బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించగా ఎట్టకేలకు శాయంపేట మండల కేంద్రంలో బెల్ట్ షాపులలో మద్యం విక్రయాలను ఆపడం జరిగిందని అన్నారు. యువత మరియు మధ్య తరగతి కుటుంబాలపై ఆర్థికంగా మరియు ఆరోగ్య అంశాలను దృష్టిలో పెట్టుకొని ఉద్యమం చేస్తే శాయంపేట మండల కేంద్రంలో బెల్ట్ షాపుల నిర్వహణ ఆపేయడం మంచి పరిణామం అని క్రాంతి కుమార్ అన్నారు.ఇదే సందర్భంలో శాయంపేట మండలంలోని అన్ని గ్రామాలలో బెల్ట్ షాపులను నిర్వహించకూడదు అది చట్ట విరుద్ధం 24 గంటలు మద్యం అందుబాటులో ఉండడం వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయి అన్నారు. గొడవలకు దారి తీస్తున్నాయి యువత చదువులు సైతం పక్కనపెట్టి బెల్టు షాపుల చుట్టూ తిరుగుతూ నిత్యం మద్యం సేవిస్తూ వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అందుకోసం శాయంపేట మండలంలో అక్రమ మద్యాన్ని ఆపేయాలని లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి వారికి సహకరిస్తున్న అధికారులకు నాయకులకు తగిన బుద్ధి చెబుతామని ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా శాయంపేటలో బెల్ట్ షాపులు మూసివేయడంతో పక్కనే ఉన్న గ్రామాలలో గుడులు, ప్రభుత్వ పాఠశాల ముందు ఉన్న బెల్ట్ షాపులలో మద్యాన్ని జోరుగా విక్రయిస్తున్నారు అని అన్నారు. ఈ చెడు అలవాటు విద్యార్థులపై పడే అవకాశం ఉంది గనక తక్షణమే అధికారులు మూకుమ్మడి దాడి చేసి ఈ బెల్ట్ షాపులను కట్టడి చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మొగ్గం సుమన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, మారపల్లి విజయ్ జిల్లా కార్యదర్శి, మర పెల్లి సుధాకర్ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కొడవటంచలో శ్రావణమాస ప్రత్యేక పూజలు

- ఈనెల 13 నుండి వచ్చే నెల 11 వరకు కుంకుమార్చనలు
- కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




రేగొండ,ఆగస్టు 04 ( జనం సాక్షి): భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మంగళవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా దేవాలయంలో ఈ నెల 13 (గురువారం) నుండి వచ్చే నెల 11 (శుక్రవారం) వరకు నెల రోజులపాటు ప్రతి రోజు ఉ. 8.00 గంటల నుండి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రావణమాస ఉత్సవాలలో నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నాయినేని సంపత్‌రావు,ఆలయ ఈఓ బిల్లా శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, పున్నం రవి, ముల్కనూరి బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ప్రాజెక్ట్ 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



సారంగాపూర్,ఆగస్టు4(జనం సాక్షి) బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో స్వర్ణ ప్రాజెక్టు నుంచి దిగువ ప్రాంతాల రైతుల సాగునీటి అవసరాల కోసం 100 క్యూసెక్కుల నీటిని మంగళవారం విడుదల చేశారు. ఇందులో జౌళి నాలా ద్వారా 80 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 20 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అదేవిధంగా స్వర్ణ ప్రాజెక్టు గేట్ల వద్ద ఉన్న లీకేజీలను పూర్తిస్థాయిలో పరిశీలించి, అవసరమైన మరమ్మత్తు పనులను తక్షణమే పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. నీటి వృథాను నివారిస్తూ, సాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రాజెక్టు నిర్వహణ చేపట్టాలని సూచించారు.

**ప్రభుత్వ లక్ష్యం:**

రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు సాగునీటి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రైతుల అవసరాన్ని బట్టి రానున్న రోజుల్లో నీటి విడుదలను మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యం చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి విలాస్, నాయకులు రాంశంకర్ రెడ్డి, సాహెబ్ రావు, బడి పోతన్న, వెంకటేష్, స్వర్ణ గ్రామ సర్పంచ్ కె మల్లేష్, చెన్న రాజేశ్వర్, తిరుమల చారి, విజయ్, నారాయణ, కోరిపెల్లి రాజేశ్వర్ రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు అనిల్ తదితరులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# కుబీర్ అంగన్‌వాడీ కేంద్రంలో 'తల్లిపాల వారోత్సవాలు'

## ముర్రుపాలు శిశువులకు రక్షాకవచం: హెల్త్ సూపర్‌వైజర్ సుగుణ



కుబీర్, ఆగస్టు 4, (జనంసాక్షి): కుబీర్ మండల కేంద్రంలోని మొదటి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెల్త్ సూపర్‌వైజర్ సుగుణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రసవించిన వెంటనే వచ్చే ముర్రుపాలు శిశువులకు ఎంతో శ్రేయస్కరమని తెలిపారు. ఈ పాలు బిడ్డకు మొదటి టీకాలా పనిచేసి,రోగనిరోధక శక్తిని ఎంతగానో పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ప్రతి తల్లి తమ శిశువుకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం బాలింతలకు పలు ఆరోగ్య సూత్రాలను, తీసుకోవాల్సిన పోషకాహార నియమాలను ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సత్యశీల, ఏఎన్ఎం సరస్వతి,ఆశకార్యకర్తసులోచన,గర్భిణులు,బాలింతలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితం కాకుండా చర్యలు తీసుకోవాలి

## వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య



వరంగల్ బ్యూరో, ఆగస్టు 04 (జనం సాక్షి) వరంగల్ జిల్లా అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారిశ్రామిక ప్రగతి పై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య వరంగల్ జిల్లా అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారిశ్రామిక ప్రగతికి సంబంధించి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. పీఎం గతిశక్తి, ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్, ఇతర కేంద్ర పథకాల కింద వరంగల్‌కు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక ఉందా? ఉంటే ఏయే ప్రాజెక్టులు మంజూరయ్యాయి? వాటి ద్వారా జిల్లాకు ఎలాంటి ప్రయోజనాలు కలగనున్నాయో వెల్లడించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య కోరారు.వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. వరంగల్ జిల్లాలో కనెక్టివిటీ మెరుగుపర్చేందుకు సుమారు రూ.7,843 కోట్ల వ్యయంతో 447 కిలోమీటర్ల మేర మూడు రైల్వే ప్రాజెక్టులు, రూ.6,133 కోట్ల వ్యయంతో 185 కిలోమీటర్ల మేర నాలుగు జాతీయ రహదారి ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. అలాగే పీఎం మిత్ర పథకం కింద 1,327 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న గ్రీన్‌ఫీల్డ్ టెక్స్‌టైల్ పార్క్‌కు సుమారు రూ.1,696 కోట్ల వ్యయం కేటాయించినట్లు పేర్కొంది.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ,"వరంగల్ అభివృద్ధికి సంబంధించి కేంద్రం వద్ద ఉన్న ప్రణాళికలు, నిధుల కేటాయింపులు, అమలులో ఉన్న ప్రాజెక్టులపై స్పష్టత కోరినట్లు వెల్లడించారు. రైల్వే, జాతీయ రహదారులు, టెక్స్‌టైల్ పార్క్ వంటి ప్రాజెక్టులు పూర్తయితే జిల్లాలో పారిశ్రామిక వృద్ధి, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి" అని ఎంపీ తెలిపారు.అలాగే, "వరంగల్‌కు మంజూరైన ప్రాజెక్టులు వేగంగా పూర్తయ్యేలా కేంద్రంపై నిరంతరం ఒత్తిడి తీసుకువస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అభివృద్ధి పనులు కాగితాలకే పరిమితం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉంది అని కడియం కావ్య పేర్కొన్నారు.

# దేశ రూపు రేఖలు మార్చ గలిగే శక్తి కేవలం యువతకే ఉంది

## మాదారం గ్రామ సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్



తాండూర్, ఆగస్టు 04(జనం సాక్షి) మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం మాదారం గ్రామపంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో "బాలల లకు సంబంధించిన "బాల గ్రామ సభ" మంగళవారం రోజున నిర్వహించారు. సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ గ్రామ సభలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు పూర్తిగా పౌరుల పైనే ఉంది అని కావున బాలల భవిష్యత్తును సక్రమమైన దారిలో పెట్టే బాధ్యత పూర్తిగా వారి తల్లిదండ్రులపైన ,విద్య నేర్పే గురువులపైనే ఉంది అని ఈ సందర్భంగా తెలియజేశారు.కావున బాలలందరూ క్రమ శిక్షణతో ఉండి మీ తల్లిదండ్రులకు, విద్య నేర్పే గురువులకు,సమాజానికి మంచి పేరు తీసుకురావాలని అని అన్నారు. ఉన్నత చదువులు చదివి మంచి స్థానంలో స్థిరపడి దేశానికి సమాజానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. దీనికిగాను ప్రభుత్వం విద్యా ప్రమాణాలలో ఎన్నో మార్పులను తీసుకువచ్చిందని విద్యా నాణ్యతను పెంచడానికి సమూల మార్పులు చేసిందని చదువుకునే ప్రతి విద్యార్థికి ఆర్థికంగా చేయూతని అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి,వార్డు సభ్యులు గొర్లపల్లి బాణేష్, గోదల లక్ష్మి, కత్తెర్ల రవికుమార్, గుండేటి లక్ష్మి,ప్రధానోపాధ్యాయులు శ్రీ లక్ష్మి మరియు మౌనిక,పంచాయతీ సెక్రెటరీ శ్రీ వాణి మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్నినో ప్రభావంతో పంట మార్పిడి శ్రేయస్కరం..!



లక్ష్మణ చందా, జూలై 4 (జనం సాక్షి) మండలంలోని తీరపెల్లి మరియు లక్ష్మణ చందా గ్రామపంచాయతీలలో మంగళవారం రోజున వ్యవసాయ అధికారి బి నాగరాజు ఆధ్వర్యంలో గ్రామసభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలో ముఖ్యంగా ఈ సంవత్సరం సూపర్ ఎల్ నీనో ప్రభావం కారణంగా ఈ సంవత్సరం వర్షాలు తక్కువ గా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. దీనిలో యూరియా బుకింగ్, ఫార్మర్ రిజిస్ట్రేషన్, ఆయిల్ ఫామ్ పంట గురించి రైతులతో చర్చించి, ఆయిల్ ఫామ్ పంట సాగుతూ వచ్చే లాభాలు రైతులకు వివరించడం జరిగింది. వ్యవసాయ అధికారి సూచనల మేరకు 15మంది రైతులు 33 ఎకరాల ఆయిల్ ఫామ్ పంట పెట్టు కుంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి నాగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారి వి.పవిత్ర , పంచాయతీ సెక్రెటరీలు వంశీ, సుధాకర్,ఆయిల్ పామ్ క్లస్టర్ అధికారి జి విష్ణు, తీరపెల్లి సర్పంచ్ బొమ్మేనా గిరిజ రవి, మండల బీజేపీ అధ్యక్షులు గాండ్ల చిన్నయ్య, లక్ష్మణ చందా సర్పంచ్ ఓసా కవిత రాజు,మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

### హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి



**హనుమకొండ/ఐనవోలు ఆగస్టు 4:**ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలను ఆదేశించారు.మంగళవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇన్‌చార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, మందుల నిల్వలు, రోగులకు అందుతున్న సేవలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించిన కలెక్టర్, ప్రతిరోజు ఎంతమంది రోగులు చికిత్స పొందుతున్నారనే వివరాలను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మందులు, వైద్య సామగ్రి నిల్వ ఉంచిన స్టోర్‌రూమ్‌ను పరిశీలించి, అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, రోగులకు అందుతున్న వైద్య సేవలపై వైద్యులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.ఆరోగ్య ఉపకేంద్రంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో సమావేశమైన కలెక్టర్, ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇప్పటివరకు జరిగిన సాధారణ ప్రసవాల సంఖ్య, గర్భిణులకు అందిస్తున్న సేవలు, అవగాహన కార్యక్రమాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ, గర్భిణులను ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలకు ప్రోత్సహించేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అవసరం లేని సిజేరియన్ ప్రసవాలు తగ్గించి, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు కుటుంబాలపై ఆర్థిక భారం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచేందుకు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సాధారణ ప్రసవాలను అత్యధికంగా ప్రోత్సహించిన ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలను ప్రోత్సాహక అవార్డులతో సత్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో స్థానిక తహసీల్దార్ విక్రమ్ కుమార్, వైద్యాధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తుది దశకు చేరుకుంటున్న ఇందిరా మహిళా శక్తి భవనం

### రూ.5 కోట్లతో జరుగుతున్న పనులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**మహిళా సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. జిల్లా కేంద్రంలో రూ.5 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ భవనం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. గత ఏడాది మార్చి 10న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతులమీదుగా శంకుస్థాపన చేసుకున్న ఈ భవనం ఆధునిక హంగులతో నిర్మితమవుతోంది. ప్రస్తుతం బయటి పనులు, లోపలి ఫినిషింగ్ పనులు చివరి దశలో ఉన్నాయి. భవనానికి సున్నం పూత పూర్తయింది. లోపల టైల్స్, సీలింగ్ పనులు జరుగుతున్నాయి. మహిళల ఆర్థిక అభివృద్ధి, నైపుణ్య శిక్షణ, స్వయం సహాయక సంఘాల సమావేశాల కోసం ఈ భవనాన్ని ప్రత్యేకంగా రూపొందించారు. భవనంలో పెద్ద సమావేశ మందిరం, శిక్షణా కేంద్రాలు, కార్యాలయ గదులు, మహిళా ఉత్పత్తుల ప్రదర్శనశాల ఏర్పాటు చేయనున్నారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇది ఒక కేంద్ర బిందువుగా మారనుంది. బ్యాంకు లావాదేవీలు, ప్రభుత్వ పథకాల అమలు, ఉత్పత్తుల విక్రయం ఇలాంటి అన్ని కార్యక్రమాలు ఒకే చోట నుండి జరిగేలా ప్రణాళిక చేశారు. ఈ భవనం పూర్తయితే జిల్లా మహిళలకు మంచి వేదిక లభించినట్లవుతుంది. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి, నాయకత్వ లక్షణాలు పెంచుకోవడానికి ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు అంటున్నారు. నిర్మాణ పనులను సంబంధిత శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. నాణ్యతతో కూడిన పనులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. త్వరలో పనులు పూర్తి చేసి మహిళలకు అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు కృషి చేస్తున్నారు.ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ భవనం ఒక నిదర్శనంగా నిలుస్తుంది. జిల్లాలో మహిళా శక్తి మరింత బలపడేందుకు ఈ కేంద్రం దోహదపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# క్రమశిక్షణతో శ్రమించి పోలీసు ఉద్యోగం సాధించండి

### యువత కోసం ఉచిత రెసిడెన్షియల్ పోలీస్ కోచింగ్ ఏర్పాటు




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**'పోలీసు ఉద్యోగం అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదు.. ఇది యువత జీవితాలకు భరోసా ఇచ్చే మంచి అవకాశం.. ప్రభుత్వం 7,112 పోస్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. కాబట్టి లక్ష్యంగా ఉన్న ప్రతి యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.. క్రమశిక్షణతో శ్రమించి తెలంగాణ పోలీసు శాఖలో ఉద్యోగం సాధించి కుటుంబానికి, సమాజానికి గర్వకారణంగా నిలవాలి.." అని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ యువతకు పిలుపునిచ్చారు..

ఈ మేరకు మంగళవారం ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసు శాఖ, ఎస్‌పీఎఫ్, జైళ్ల శాఖల్లో 7,112 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో, భూపాలపల్లి జిల్లా నిరుద్యోగ యువతకు ఉపయోగపడేలా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఉచిత రెసిడెన్షియల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ కోచింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.జిల్లాలోని పేద, గ్రామీణ, గిరిజన, మారుమూల ప్రాంతాల యువత ఆర్థిక ఇబ్బందుల కారణంగా కోచింగ్ కు వెళ్లలేకపోతున్నారని, అలాంటి వారికి అండగా నిలిచేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎస్పీ వివరించారు. ఈ కోచింగ్ లో అనుభవజ్ఞులైన అధ్యాపకుల ద్వారా రాత పరీక్షకు శిక్షణ, అర్హత కలిగిన ఫిజికల్ ట్రైనర్ల ఆధ్వర్యంలో ఫిజికల్ ఈవెంట్స్ పై ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. అభ్యర్థులకు ఉచిత వసతి, తరగతి బోధన, శారీరక శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్ కూడా అందిస్తామని పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగంపై ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నెల 4 నుండి 15 వరకు తమ సమీప పోలీస్ స్టేషన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. మహిళా అభ్యర్థులు కూడా ధైర్యంగా ముందుకు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కోచింగ్ ప్రారంభ తేదీ, శిక్షణా కేంద్రం ఇతర పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా మీడియా ద్వారా వెల్లడిస్తామని తెలిపారు. పోలీసు ఉద్యోగం సాధించడం ద్వారా యువత తమ జీవితాలను బంగారు భవిష్యత్ వైపు నడిపించుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.

# ఎడ్లపల్లిలో గ్రామసభ

### సర్పంచ్ జంగిడి శ్రీనివాస్



**మల్హర్, ఆగస్టు 04(జనంసాక్షి)** మండలం లోని ఎడ్లపల్లి గ్రామం లో గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక తయారీలో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ శాఖలతో, గ్రామ ప్రజలతో సంయుక్తంగా గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి గ్రామ ఉపసర్పంచ్ వేల్పుల రమేష్, వార్డు సభ్యులు రౌతు భీమయ్య,పంతకాని గౌతమి,పంతకాని స్నేహ, గా ఎడ్లపల్లి అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ స్వరూప, గ్రామ జిపిఓ రాసూరి శ్రీనివాస్,ఎడ్లపల్లి ప్రైమరీ స్కూల్ హెచ్ఎం సంధ్య, సుభాష్ నగర్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం వినయ్, గారు, విద్యుత్ శాఖ లైన్మెన్,ఏఎన్ఎం, ఆశా వర్కర్లు,అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి,సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## కేటీపీపీ ప్రధాన గేటు వద్ద టీజీపీఈజేఏసీ నిరసన




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ కేటీపీపీ ప్రధాన గేటు వద్ద టీజీపీఈజేఏసీ ఆధ్వర్యంలో వైటీపీఎస్, ఏహెచ్‌పీ, సీహెచ్‌పీ ప్రైవేటీకరణ టెండర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం 37వ రోజు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లాంట్ ప్రధాన గేటు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థల ప్రయోజనాలను కాపాడాలని, శాశ్వత ఉద్యోగుల ప్రయోజనాలకు భంగం కలిగించే ప్రైవేటీకరణ చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ వైటీపీఎస్, ఏహెచ్‌పీ, సీహెచ్‌పీ ప్రైవేటీకరణ టెండర్‌ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు టీజీపీఈజేఏసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీజీపీఈజేఏసీ నాయకులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఇంజనీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

### బాలుడి కుటుంబం కి గాయగ్ ట్రస్ట్ ఆర్థిక చేయూత



**చిట్యాల, ఆగస్టు 04(జనం సాక్షి** ):మండల కేంద్రం కి చెందిన మాసు అనిల్ కుమారుడు డిన్ను ఇటీవల వేడి నీళ్లు పడి వెంటిలేషన్ వెళ్లి సీరియస్ కండిషన్ లో హన్మకొండ లోని ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న చిట్యాల మండల కేంద్రానికి చెందిన పాండ్రాల నవంత్ హైదరాబాద్ లో తనతో పాటు పని చేస్తున్న సహోద్యోగులకు తెలియచేయగా గాయగ్ అనే ట్రస్ట్ ద్వారా నవంత్ స్నేహితులు అందరు కలిసి అరవై వేల (60000)రూపాయలను సమకూర్చి మంగళవారం బాధిత కుటుంబం మాస్ అనిల్ కుటుంబం కి అందచేశారు ఎక్కడో హైదరాబాద్ లో ఉన్న మిత్రులందరితో మాట్లాడి చిట్యాల గ్రామానికి చెందిన బాధితుడికి ఆర్థిక సహాయం అందేలా చేసిన నవంత్ కి బాధిత కుటుంబ సభ్యుడు అనిల్ ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా నవంత్ మాట్లాడుతూ జరిగిన విషయం ని తెలియగానే నాతో పని చేసే సహోద్యోగులు ప్రతి ఒక్కరు స్పందించి సహాయం చేయడం జరిగింది అని వెంటనే స్పందించిన నా గాయగ్ ట్రస్ట్ ప్రెసిడెంట్ పిల్లాపాక మనోహర్,వైస్ ప్రెసిడెంట్ మధుకర్ పిల్లాపాక, ట్రస్టీ వినోద్, నాతో పాటు ట్రస్ట్ మెంబెర్స్ మెరుగు సాయికృష్ణ, భాషరత్ అలీ ,శివ ,రాజన్ ,అలెగ్జా, తదితర మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు

# ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యంగా పని చేయాలి

- పెండింగ్ ఫైళ్లను వెంటనే పరిష్కరించాలి
- జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న



**వరంగల్ బ్యూరో, ఆగస్టు 04 (జనం సాక్షి)** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి విభాగం సమర్థవంతంగా పనిచేయాలని కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. మంగళవారం కమిషనర్ జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఇన్వర్డ్ సెక్షన్, పెన్షన్ సెక్షన్, పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ తదితర విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా విభాగాల్లో రికార్డుల నిర్వహణ, ఫైళ్ల స్థితిగతులు, పెండింగ్ దరఖాస్తులు, కార్యాలయ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తు, ఫైలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, అనవసరంగా పెండింగ్‌లో ఉంచవద్దని స్పష్టం చేశారు. ఫైళ్ల పరిష్కారంలో జాప్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యాలయానికి వచ్చే ప్రజలు, సందర్శకులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓర్పుగా విని అవసరమైన సమాచారాన్ని స్పష్టంగా అందించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చి, ప్రతి ఒక్కరికీ సంతృప్తికరమైన సేవలు అందించేలా అధికారులు, ఉద్యోగులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అంతేకాకుండా కార్యాలయ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని, ప్రతి విభాగంలో శుభ్రమైన, సక్రమమైన పని వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమయపాలన పాటిస్తూ ఉద్యోగులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, కార్యాలయ పనితీరులో నాణ్యత, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ ఆకస్మిక తనిఖీలో కమిషనర్ వెంట అదనపు కమిషనర్ ఈసంపల్లి జోనా, పర్యవేక్షకుడు సంతోష్, వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు ఉన్నారు.

## మండల కేంద్రంలో మరుగుదొడ్లు నిర్మాణానికి తొలి అడుగు పడింది



**నేరడిగొండ ఆగస్టు4(జనంసాక్షి):** మండల కేంద్రంలో మరుగుదొడ్లు లేకపోవడంతో మండల కేంద్రానికి ప్రతి రోజు వచ్చే వేలాది మంది మహిళలు, వృద్ధులు,ప్రజల ఇబ్బందుల దృష్ట్యా మరుగుదొడ్లు నిర్మాణానికి స్థలం లేకపోవడం కూడా సమస్య ఉండడంతో సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్ విడిని చైర్మన్ ఏలేటి రవీందర్ రెడ్డి,సర్పంచ్ ఏలేటి నీలిమ,ఉప సర్పంచ్ గోతి గులాబ్ సింగ్‌లు మంగళవారం పంచాయతీ సెక్రటరీ అరుణ్ దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించిన జీపీ సర్పంచ్ సంబంధిత అధికారులకు సమాచారం అందించి పాలకవర్గాన్ని వెంట తీసుకెళ్లి స్థలాన్ని పరిశీలించి ఎంపిక చేశారు. వీలైనంత త్వరగా మరుగుదొడ్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడంతో మండల కేంద్రంలో మరుగుదొడ్లు నిర్మాణానికి తొలి అడుగు పడినట్లయింది.

## ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడిగా సయ్యద్ రిజ్వాన్ ఎన్నిక



**కెరమెరి, ఆగస్టు4 (జనంసాక్షి)** నూతన ఉప సర్పంచుల ఫోరం కెరమెరి మండల కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫోరం అధ్యక్షుడిగా సయ్యద్ అబ్దుల్ రిజ్వాన్, ఉపాధ్యక్షుడిగా పతంగే లింబదాస్, ప్రధాన కార్యదర్శిగా సూర్యవంశీ పరమేశ్వర్, సంయుక్త కార్యదర్శిగా మొహర్లే మోహన్, కోశాధికారిగా వాగ్మరే శ్రీకాంత్, సభ్యులు మడవి తుకారాం,బానే సాగర్, జాదవ్ దిలీప్, ఆత్రం బారికరావు, మొహర్లే రాందాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్లాడుతూ.. మండలంలోని ఉపసర్పంచ్‌లందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం, ఉపసర్పంచ్‌ల హక్కుల పరిరక్షణ కోసం సమిష్టిగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఉపసర్పంచ్‌లకు ప్రభుత్వ పరంగా రావలసిన గుర్తింపు, అధికారాల కోసం ఫోరం ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడితో పాటు కార్యవర్గ సభ్యులను ప్రజాప్రతినిధులు, నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు అబ్దుల్ కలాం, పెందోర్ మోతిరాం, కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు, ఇందాపూర్ సర్పంచ్ బుచ్చయ్య, నాయకులు ఆత్రం రాము, షైక్ మున్ను, ఆడ రాంచందర్ తదితరులు ఉన్నారు.

## శిశువు ఆరోగ్యానికి తల్లిపాలు తొలి పెట్టుబడి

- ప్రపంచ తల్లిపాల వారోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు
- సర్పంచ్ సుందిళ్ల శంకరమ్మ భూమయ్య



**తాండూర్, ఆగస్టు 04)జనం సాక్షి )** మంచిర్యాల జిల్లా :తాండూర్ మండలం బోయపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ సుందిళ్ల శంకరమ్మ భూమయ్య అధ్యక్షతన గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.మరియు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో సహకరించిన గ్రామ ప్రజలకు గ్రామ ప్రముఖులకు, యువతకు, వార్డు సభ్యులకు, మహిళలకు మరియు తదితరులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుందిళ్ల శంకరమ్మ భూమయ్య ,ఉప సర్పంచ్ నల్లల మహేష్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, తల్లిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

రిమ్స్, జీసీసీ గోదాములను తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో మంద మకరందు



**మావల ఆగస్ట్ 05( జనం సాక్షి):** గిరిజనులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని ఉట్నూర్ సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ప్రాజెక్టు అధికారి మంద మకరందు ఆదేశించారు. మంగళవారం ఆయన ఆదిలాబాద్‌లోని రాజీవ్ గాంధీ వైద్య విజ్ఞాన సంస్థ (రిమ్స్) ఆసుపత్రిని సందర్శించి గిరిజనులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వివిధ వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న గిరిజన రోగులతో నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి, అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా ప్రతి రోగికి అవసరమైన చికిత్సను సకాలంలో అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు. వార్డుల్లో నిర్వహిస్తున్న గిరిజన రోగుల రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించిన ప్రాజెక్టు అధికారి.. రోగుల నమోదు, చికిత్స వివరాలు, మందుల పంపిణీ, వైద్య సేవల పురోగతిని ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ప్రతి రోగి పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యం, మందుల లభ్యత, వైద్య సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న సేవల నాణ్యతను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం పెరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు. అనంతరం ఆదిలాబాద్‌లోని గిరిజన సహకార సంస్థ (జీసీసీ) గోదాములను సందర్శించిన ప్రాజెక్టు అధికారి, అటవీ ఉత్పత్తులు, ఇతర వస్తువుల నిల్వ విధానం, స్టాక్ రిజిస్టర్లు, భద్రతా ఏర్పాట్లు, గోదాముల నిర్వహణను తనిఖీ చేశారు. నిల్వల వివరాలను పారదర్శకంగా నిర్వహిస్తూ ప్రభుత్వ ఆస్తుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. గిరిజన సంక్షేమానికి సంబంధించిన అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు ప్రతి గిరిజన కుటుంబానికి చేరేలా కృషి చేయాలని పీవో సూచించారు. ఈ తనిఖీల్లో రిమ్స్ డైరెక్టర్ డా. రాథోడ్ జైసింగ్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కుడిమేత మనోహర్, రిమ్స్ వైద్యులు, గిరిజన సహకార సంస్థ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారంతో పది మందికి ఉపాధి కల్పించిన యువకుడు

## పేపర్ ప్లేట్ బిజినెస్‌తో రాణింపు... నిరుద్యోగులకు ఆదర్శం



**నిర్మల్ రూరల్,ఆగస్టు4(జనం సాక్షి)** నిర్మలా జిల్లా సర్నాపూర్(బి) గ్రామం లక్ష్మణచంద మండలం చెందిన ఏలముల సాయికుమార్ డిగ్రీ పూర్తిచేసుకొని ఉద్యోగాల కోసం ప్రయత్నించిన ఉద్యోగం రాకపోవడంతో కుంగిపోకుండా ఏదైన సాధించాలని పట్టుదలతో నిర్మల్ పట్టణానికి వచ్చి ఆధునిక కాలంలో నిత్య అవసరంగా ఎక్కువగా వాడుతున్న మోదుగ ఇస్తరాకుల పేపర్ ప్లేట్స్ వ్యాపారం ఎంచుకున్నారు. మొదలు పెట్టిన తక్కువ కాలంలోనే మార్కెట్ లో సాయి పేపర్ ప్లేట్ కంపెనీ మయూరి హోటల్ వెనుక చిన్నగా మొదలు పెట్టి అభివృద్ధి చేసి పది మందికి ఉపాధి కల్పిస్తున్నారు.అది ఏ వ్యాపారమైన మనసుపెట్టి కష్టపడి పని చేస్తే విజయం సాధించవచ్చు అన్నారు. ఇలా ఆదర్శంగా నిలిచిన సాయికుమార్‌కి మిత్రులు గ్రామస్తులు అభినందించారు.

# ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణంలో నాణ్యత పాటించాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణంలో నాణ్యతను తప్పనిసరిగా పాటించాలని, భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్యను అందించే కేంద్రంగా ఈ పాఠశాల నిలుస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం గాంధీనగర్ శివారులోని గుట్టపై నిర్మాణంలో ఉన్న 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల' భవన నిర్మాణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో చేపట్టిన ప్రతిష్టాత్మక పథకాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఒకటని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించడమే ఈ పాఠశాలల ప్రధాన ఉద్దేశమన్నారు. అందుకే నిర్మాణ దశలోనే నాణ్యత విషయంలో ఎలాంటి రాజీకి తావు లేదని కాంట్రాక్టర్లకు సూచించారు. పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని, అదే సమయంలో వాడే సామగ్రి, నిర్మాణ ప్రమాణాల విషయంలో అత్యంత జాగ్రత్త వహించాలని అన్నారు. తరగతి గదులు, ల్యాబ్ లు, హాస్టల్, ఆట స్థలాలు, తాగునీరు, పారిశుద్ధ్య సౌకర్యాలన్నీ అంతర్జాతీయ ప్రమాణాలతో ఉండాలని కోరారు. భవిష్యత్ లో ఈ పాఠశాల భూపాలపల్లి నియోజకవర్గానికి గర్వకారణంగా నిలవాలని, ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. నిర్మాణంలో నాణ్యతతో పాటు భద్రతా ప్రమాణాలను కూడా తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వారం పనుల పురోగతిని సమీక్షిస్తానని, ఏమైనా లోపాలుంటే వెంటనే సరిదిద్దాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# కొడుకునులలో పందులు స్వైర విహారం

### పట్టించుకోని అధికారులు



**కొడకండ్ల, ఆగస్టు 4 (జనం సాక్షి)** కొడకండ్ల మండల కేంద్రంలోని పందులు స్వైర విహారం చేస్తున్నాయని, పందులను పెంచే వారికి ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవట్లేదు, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవట్లేదు, పందుల వలన చిన్నపిల్లలను అనారోగ్యానికి గురి చేస్తున్నాయి, ఇంటి ఆవరణంలో చెట్లను పెంచుకుంటే వాటిని తొలగిస్తున్నాయి కాబట్టి తొందరలో పందులను జనసంచారంలో తిరగకుండా అధికారులు చర్యలు తీసుకోగలరు, పేపర్లను నైనా వార్త వస్తే తొందరలో పరిష్కారం జరుగుతుందని ప్రజల నమ్మకం

# విద్యుత్ షాక్‌తో రైతు వీరయ్య మృతి



**మల్లంపల్లి,ఆగస్టు04 (జనం సాక్షి):-**ములుగు జిల్లా మల్లంపల్లి మండల పరిధిలోని దేవనగర్ గ్రామానికి చెందిన పొర్ల వీరయ్య తన వ్యవసాయ పొలంలో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. వీరయ్య మృతి తో గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.పొలంలో నీరు పెట్టేందుకు వెళ్లిన సమయంలో కరెంట్ వైర్లు తగలడంతో ఈ ఘోరం జరిగింది.తోటి రైతులు గమనించి కుటుంబ సభ్యులకు,పోలీసులకు సమాచారం అందించారు.స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా,వీరయ్య అకాల మరణంతో గ్రామంలో శోకఛాయలు అలముకున్నాయి.బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

### ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జక్కుల తిరుపతి రాచర్ల బాలరాజు డిమాండ్



**నర్సంపేట ఆగస్టు 4 (జనం సాక్షి)** ఖరీఫ్ సీజన్లో పత్తి విత్తనాలను నాటిన రైతుల పంట చేను ఎదుగుదల లేక పంట నష్టపోయారని అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జక్కుల తిరుపతి రాచర్ల బాలరాజు లు అన్నారు. దుగ్గొండి మండలం గోపాలపురం గ్రామం లో పత్తి విత్తనాలను నాటిన రైతుల పంటల పరిశీలనకు వెళ్లారు. గ్రామంలో రాశి స్వీఫ్ట్ కంపెనీకి చెందిన విత్తనాలను నాటారని కంపెనీ పేరుతో ఉన్న నకిలీ విత్తనాల వల్లనే రైతులు ఒక్క గ్రామంలోనే 50 ఎకరాలకు పైగా పంట నష్టపోయారని వారు ఆరోపించారు .దుగ్గొండి మండలంలో ఐదు గ్రామాలలో మరియు జిల్లా వ్యాప్తంగా కూడా ఈ నకిలీ విత్తనాల వల్ల రైతులు పంట నష్టపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో గత మే నెలలోనే నర్సంపేట ఆర్డిఓ నకిలీ విత్తనాలు అరికట్టాలని నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పిడి ఆక్ట్ పెట్టాలని ఆర్డిఓ వినతిపత్రం ఇచ్చామన్నారు. అట్లాగే వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని నకిలీ విత్తనాలను అరికట్టాలని సకాలంలో ఎరువులు అందజేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేసి అనంతరం కలెక్టర్ కు కూడా వినతిపత్రం ఇవ్వడమైందన్నారు. అయినప్పటికీ జిల్లాలో నకిలీ విత్తనాలు అరికట్టడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమయ్యారని కొంతమంది షాపు యజమానితో కుమ్మక్కైన ఫలితమే రైతులకు ఈ పరిస్థితి దాపురించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో నకిలీ విత్తనాల వల్లనష్టపోయిన రైతులకు ఒక ఎకరానికి 50వేల రూపాయలను రాశి కంపెనీ నుండి నష్టపరిహారం ఇప్పించాలని విత్తనాలను అమ్మిన షాపు యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి షాపులను సీజ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

# ధ్యానం ,శాకాహారం ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యం




**తొర్రూరు , ఆగస్టు 04 (జనం సాక్షి):**తొర్రూరు పట్టణ కేంద్రంలో పిరమిడ్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం తొర్రూరులో ఘనంగా శాఖాహార మహా ర్యాలీ నిర్వహించారు. తొర్రూరు పాటి మీది శివాలయంలో గత 50 రోజులుగా నిర్వహిస్తున్న ధ్యాన శిక్షణ ముగింపు కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పిరమిడ్ మాస్టర్ ధ్యానం, శాఖాహారం ద్వారా ఆరోగ్యకరమైన ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించవచ్చని ప్రజల్లో చైతన్య కల్పిస్తూ తమ సందేశాన్ని ఇచ్చారు. దేహమే దేవాలయమని శాఖాహారమే అమృత ఆహారం అనే విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొరూరు పట్టణంలోని మహిళలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి ర్యాలీగా బస్టాండ్ ఎల్ వై ఆర్ గార్డెన్ మీదుగా తొర్రూరు పట్టణ పురవీధుల గుండా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్స్ శైలజ, విమల ,కిషన్ రెడ్డి ,దయాసాగర్, నాగమణి, సీతయ్య, రమేష్, రాజేందర్, రవీందర్ ,నవీన్ రెడ్డి, పిరమిడ్ సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భూపతి రాజు, తొర్రూరు ధ్యాన కేంద్ర నిర్వాహకులు శోభన్ బాబు, శేఖర్ ,రామ్మూర్తి ,సూర్యనారాయణ ,దామోదర్, శోభన్ బాబు తదితరు పాల్గొన్నారులు.

# భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

### హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి



**హనుమకొండ/ఐనవోలు:(జనం సాక్షి) ఆగస్టు 4, 2026:**భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, సర్వేకు సంబంధించిన సమాచారాన్ని ముందుగానే రైతులకు తెలియజేసి వారి సహకారంతో పనులు చేపట్టాలని హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి సర్వేయర్లను ఆదేశించారు.మంగళవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పంథిని గ్రామంలో భూములు కొలతల శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే పనులను ఇన్‌చార్జి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటివరకు ఎన్ని ఎకరాల భూమికి రీ-సర్వే పూర్తయిందని, రోజువారీగా ఎంత విస్తీర్ణంలో సర్వే నిర్వహిస్తున్నారని, ఎన్ని రోవర్ పరికరాలతో సర్వే చేపడుతున్నారని సర్వేయర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి రీ-సర్వే ప్రక్రియ, పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు. ప్రస్తుతం గ్రామంలో రెండు సర్వే బృందాలు రీ-సర్వే పనులు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ, ప్రతి సర్వే బృందం రోజుకు కనీసం 75 ఎకరాల భూమిని రీ-సర్వే చేసేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. సర్వే ప్రారంభానికి ముందే కార్యాచరణ రూపొందించి, ఆయా ప్రాంతాల రైతులకు తేదీలు, సమయాలపై ముందస్తు సమాచారం అందించాలని ఆదేశించారు.రైతుల సమన్వయంతో, నిర్దేశిత లక్ష్యాల ప్రకారం ప్రతిరోజూ రీ-సర్వే చేపడితే ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేయడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సర్వే పనుల్లో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ-సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ పరిశీలనలో భూములు కొలతల శాఖ సహాయ సంచాలకులు నూర్ సింగ్, ఐనవోలు తహసీల్దార్ విక్రమ్ కుమార్, సర్వేయర్ సూరజ్ కుమార్, జీపీవో శ్రీకాంత్, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దికి బీఆర్ఎస్ నాయకుల నివాళి



**నల్లబెల్లి రిపోర్టం(జనం సాక్షి) ఆగస్టు 4, 2026:**తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. మంగళవారం ఆయన ఐదో రోజు సందర్భంగా మండల బీఆర్ఎస్ నాయకులు పెద్ది స్వగృహంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పెద్ది సుదర్శన్‌రెడ్డి నియోజకవర్గానికి అందించిన సేవలను, చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగ పాణి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మండల నాయకులు గందె శ్రీనివాస్ గుప్తా, జైపాల్ రెడ్డి,మోహన్‌రావు, సర్పం చులు జాటోత్ రవి, పల్నాటి మూర్తి, నాయకులు ముత్నేని చంద్రశేఖర్, సీతారాం రెడ్డి, ఎల్లస్వామి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే శిశువుకు సంపూర్ణ ఆరోగ్యం

- సీతానగరం అంగన్వాడి సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలు.
- దామరవంచ సెక్టార్ సూపర్వైజర్ శ్యామలాదేవి.



**గూడూరు,ఆగస్టు04(జనంసాక్షి):** తల్లి పాలే శిశువుకు సంపూర్ణ ఆరోగ్యం,తల్లిపాలే శ్రేష్టమైనవని దామరవంచ సెక్టార్ సూపర్వైజర్ శ్యామలాదేవి అన్నారు.మంగళవారం గూడూరు మండలం,సీతానగరం గ్రామ పంచాయతీ పరిధిలో సీతానగరం, కొమ్ములవంచ, మోతీనాయక్ తండ, అవుసుల తండా,భూక్య దస్రుతండలలోని అంగన్వాడి టీచర్లు,పిల్లలు తల్లిదండ్రుల సమక్షంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శ్యామలాదేవి మాట్లాడుతూ ఆగస్టు నెల 1నుండి,7వరకు వారం రోజులపాటు జరిగే తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం చాలా విలువైనదని, ఈ సృష్టిలో శ్రేష్టమైనవి తల్లి పాలేనని, గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు, తల్లిపాలే ముద్దని డబ్బాపాలు వద్దని అన్నారు.

**అతిథి ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ**

పిల్లలకు పౌష్టికాహారం అంగన్వాడీల ద్వారానే లభిస్తుందని,వాటిని సద్వినియోగపరుచుకోవాలని అన్నారు. తల్లిపాలతోనే శిశువుకు సంపూర్ణ పోషకాహారం అందుతుందని,రోగ నిరోధక శక్తి పెరుగుతుందని,మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం శిశువుకు ఆరోగ్యానికి అత్యంత మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసం పూలమ్మ,జాటోత్ లక్ష్మి,ధరంసోత్ కమల,సుంచ శ్రీలత,భూక్య రజిత,చర్ప దేవిలతో పాటు తల్లి తండ్రులు రచన,రమాదేవి,సుకన్య, అనసూర్య, మంగమ్మ,గీతలు, తదితరులు పాల్గొన్నారు.

# రేగొండ మండల కేంద్రంలో మద్యపాన నిషేధం

- బెల్టు షాపులు, గుడుంబా సెంటర్లు బంద్ చేయాలని తీర్మానం
- ఎస్సై దాసరి సుధాకర్‌కు తీర్మాన ప్రతిని అందజేసిన పాలకవర్గం



**రేగొండ, ఆగస్టు 04( జనం సాక్షి):** గ్రామ ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తును కాపాడడం, గ్రామంలో శాంతిభద్రతలు కాపాడడం లక్ష్యంగా రేగొండ మండల కేంద్రంలో మద్యపాన నిషేధం అమలు చేయాలని గ్రామ పంచాయతీ సర్పంచ్ వారణాసి మౌనిక ఆధ్వర్యంలో తీర్మానం చేశారు.మంగళవారం జరిగిన గ్రామ పంచాయతీ ప్రత్యేక సమావేశంలో గ్రామ పరిధిలోని అన్ని బెల్టు షాపులు, గుడుంబా సెంటర్లను వెంటనే మూసివేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ తీర్మాన ప్రతిని రేగొండ ఎస్సై దాసరి సుధాకర్ సర్పంచ్ వారణాసి మౌనిక, పంచాయతీ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు అందజేశారు. గ్రామంలో అక్రమ మద్యం అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, పోలీసు గస్తీని పెంచాలని వారు కోరారు.

**తీర్మానంలోని ముఖ్య అంశాలు:**

1. గ్రామ పరిధిలో బెల్టు షాపులు, గుడుంబా విక్రయాలపై పూర్తి నిషేధం
2. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై పోలీసు చర్యలు
3. మద్యపాన దుష్ప్రభావాలపై యువతకు, మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహణ

ఈ నిర్ణయానికి గ్రామ ప్రజలు, ముఖ్యంగా మహిళలు హర్షం వ్యక్తం చేశారు. మద్యపాన రహిత గ్రామంగా రేగొండను తీర్చిద్దడానికి అందరూ సహకరించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దండ్రే రాజ్ కుమార్, మహిళా సంఘం సిఏలు రేగూరి రజిత, మార్క సుమలత, వార్డు సభ్యులు పల్లె కల్పన, మేకల రాజు, పూజారి ప్రవళిక, మైస సురేందర్, అన్నారపు వెంకన్న, గ్రామస్తులు వారణాసి అజయ్, కూరాకుల మల్లయ్య, చిన్నాల ధనుంజయ్, కారోబార్ ముష్కే రమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే పాయల్ జన్మదిన వేడుకలు

- కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్
- రక్తదానం చేస్తున్న అభిమానులతో ఎమ్మెల్యే పాయల్



**మావల ఆగస్ట్ 05( జనం సాక్షి):** ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సుమారు 1,800 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, ఆదిలాబాద్ నియోజకవర్గ అభివృద్ధే తన మొదటి లక్ష్యమని అన్నారు. తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శు భాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాందాస్, ఆదిత్య ఖండేష్కర్, లోక కరుణాకర్ రెడ్డి, బోయర్ విజయ్, సీతారాం, ప్రవీణ్ రెడ్డి, సాయికిరణ్, సంజీవ్, సూర్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నా జన్మదినం సందర్భంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన అదిలాబాద్ నియోజకవర్గ ప్రజలకు, బిజెపి దేశ రాష్ట్ర జిల్లా నాయకత్వానికి నా ఆత్మీయులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. మీ అభిమానం ఎల్లప్పుడూ ఇలానే ఉంటూ మీలో ఒక్కడిగా నన్ను చూసుకోవాలని కోరుకుంటున్నాను అని పాయల శంకర్ అన్నారు.

# ఓబిసి మోర్చా అధికార ప్రతినిధిగా యాదగిరి



**వరంగల్ మండలం, ఆగస్టు 04 (జనం సాక్షి)** వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధిగా వరంగల్ నగరంలోని కరీమాబాద్ ప్రాంతానికి చెందిన మెంతుల యాదగిరి నియమించబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీలు ఒకరికొకరు పోటీపడి రాష్ట్రన్ని అడ్డగోలుగా దోసెసుకుంటున్నారు అన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించి గతంలో టిఆర్ఎస్ పార్టీ ప్రాజెక్టుల పేరుతో వేల కోట్ల రూపాయలు లూటీ చేసింది. ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ హైడ్రా పేరుతో పేద ప్రజల ఇల్లు నేలమట్టం చేస్తూ వారికి పునరావాసం లేకుండా చేస్తున్నారు. ఈ రకంగా ప్రజాస్వామ్య దేశంలో ప్రజల హక్కులను అరిస్తూ వేలకోట్ల రూపాయలు అవినీతికి పాల్పడుతున్నట్లు చెప్పారు. ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయ పార్టీగా బిజెపి రాష్ట్రంలో రానున్న రోజుల్లో అధికారం చేపడుతుందన్నారు.

# భూపాలపల్లి అర్బన్ పీహెచ్‌సీలో మెరుగైన వైద్య సేవలు

- రూ.143 లక్షలతో నూతన భవనం
- రోగులకు చాలా సౌకర్యంగా ఉంది.
- పీహెచ్ సీ డా. సుభాష్





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని రాంనగర్, సుభాష్ కాలనీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన కొత్త భవనంలో సేవలు మెరుగుపరుస్తాయి. భూపాలపల్లి పట్టణంలోని రాంనగర్ లో గల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్త భవనంలోకి మారింది. రూ.143 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ రెండంతస్తుల భవనం ఆధునిక సదుపాయాలతో ప్రజలకు అందుబాటులోకి రావడం స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో 07-11-2024 న శంకుస్థాపన చేసుకున్న ఈ భవనాన్ని గత జనవరి 12 న ప్రారంభించారు. స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభోత్సవం చేశారు. నూతన భవనంలో రోగులకు కూర్చోవడానికి విశాలమైన హాలు, ప్రత్యేక ఓపీ గదులు, ఫార్మసీ, టీకాల గది, మహిళలకు ప్రత్యేక వార్డు సౌకర్యాలు ఉన్నాయి. వికలాంగుల కోసం ర్యాంప్ కూడా ఏర్పాటు చేశారు. రోజుకు 70 మంది వరకు రోగులు ఇక్కడికి వచ్చి వైద్య సేవలు పొందుతున్నారు. జ్వరం, దగ్గు, బీపీ, షుగర్ తో పాటు గర్భిణీలు, చిన్న పిల్లలకు అవసరమైన అన్ని వైద్య సేవలు ఇక్కడే ఉచితంగా అందిస్తున్నారు. అర్బన్ పీహెచ్‌సీ వైద్యాధికారి డా. సుభాష్ ఆధ్వర్యంలో సిబ్బంది అందరూ సమన్వయంతో పని చేస్తున్నారు. ప్రభుత్వం అందించే ఆరోగ్య పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నారు. భూపాలపల్లి అర్బన్ పీహెచ్‌సీని కొత్త భవనంలోకి మార్చడం వల్ల రోగులకు చాలా సౌకర్యంగా ఉంది. ఇక్కడ మాకు సరిపడా గదులు, పరికరాలు ఉన్నాయి. ఓపీ నుండి మందుల పంపిణీ వరకు అన్ని సేవలు ఒకే చోట లభిస్తున్నాయి. ప్రజలు ఎటువంటి అనుమానం లేకుండా ఇక్కడికి వచ్చి ఉచిత వైద్య సేవలు పొందవచ్చు. ప్రభుత్వం మాకు అందిస్తున్న సహకారంతో మరింత మెరుగైన సేవలు అందిస్తాము. ప్రభుత్వం ఆరోగ్య రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతతో జిల్లాలో వైద్య సేవలు గణనీయంగా మెరుగుపడ్డాయి. నూతన భవనం రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇకపై చిన్న చిన్న జబ్బులకు కూడా జిల్లా ఆసుపత్రికి వెళ్లే అవసరం లేకుండా ఇక్కడే మంచి చికిత్స పొందవచ్చని అంటున్నారు.

# తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన



**చెన్నారావుపేట, ఆగస్టు 4 ( జనం సాక్షి):** తల్లిపాల ప్రాముఖ్యతపై జీడిగడ్డ తండా అంగన్వాడీ టీచర్ సరోజన అవగాహన కల్పించారు. మండలంలోని జీడిగడ్డ తండ గ్రామంలో అంగన్వాడీ టీచర్ సరోజన ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ సరోజన ముర్రు పాలు, తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. శిశువు పుట్టిన గంటలోపే పిల్లలకు ముర్రు పాలు తప్పకుండా తాగించాలని ఆ పాలలో అనేకమైన పోషక పదార్థాలు ఉంటాయని తద్వారా రోగనిరోధక శక్తి పెంపొందుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, అంగన్వాడి ఆయా కమలమ్మ, గ్రామ పెద్దలు లక్ష్మి, తార్కీ, తల్లులు నునావత్ శివాని, లైల, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన పశువుల బాధితులకు నష్టపరిహారం

### మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు ప్రతినిధి,ఆగష్టు 04(జనంసాక్షి).విద్యుత్ ప్రమాదంలో పశువులు మృతి చెందిన బాధితులకు టీజీ ఎన్పీడిసిఎల్ తరపున మంజూరైన నష్టపరిహార చెక్కులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా మంగళవారం ములుగులో అందజేశారు.ఈ సందర్భంగా జగ్గన్నపేట గ్రామానికి చెందిన అజ్మీరా అనిల్ కుమార్, గంగ్రకోట అశోక్, పతిపల్లి గ్రామానికి చెందిన సముద్రాల బక్కయ్యలకు విద్యుత్ ప్రమాదంలో పశువులు మృతి చెందినందుకు ఒక్కొక్కరికి రూ.40,000/- (నలభై వేల రూపాయలు) చొప్పున నష్టపరిహార చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్ & టెక్నికల్), ములుగు కన్నా రాజు, ఎన్ వేణుగోపాల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ములుగు, బి రవి అసిస్టెంట్ ఇంజనీర్ ములుగు, తదితరులు పాల్గొన్నారు.

# భారత్ గ్యాస్ కేవైసీ పూర్తి చేసుకునేందుకు ఆగస్ట్15 డెడ్లైన్



**శాయంపేట, ఆగస్టు 4 (జనం సాక్షి)** గ్యాస్ సబ్సిడీ, సరఫరా సంబంధిత సేవలు నిరంతరంగా కొనసాగాలంటే గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా తమ ఈ-- కేవైసీ పూర్తి చేసుకోవాలని భారత్గ్యాస్ సేల్స్ ఆఫీసర్ దోభ్లే సాహిల్ పురుషోత్తం సూచించారు. అందుకు ఈ ఆగస్ట్ 15 తేదితో ముగుస్తుందన్నారు. హనుమకొండ జిల్లా శాయంపేట మండలకేంద్రంలోని ఆదిరెడ్డి భారత్గ్యాస్ ఏజెన్సీలో మంగళవారం భారత్గ్యాస్ సేల్స్ ఆఫీసర్ దోభ్లే సాహిల్ పురుషోత్తం ఈకేవైసీలపై రిపోర్టును పరిశీలించారు. ఎంత మేర కేవైసీ చేసుకున్నారు. ఇంకా ఎంత పెండింగ్ ఉంది అనేదిదానిపై ఆరా తీసారు. కేవైసీ చేయించుకోని వారికి ఎట్టి పరిస్థితుల్లో సిలండర్లు డెలవరీ చేయద్దని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాది గ్యాస్ కనెక్షన్లు నకిలీ పేర్లతో, లేదా మరణించిన వారి పేర్లతో చెలామణి అవుతున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఒకే కుటుంబంలో బహుళ కనెక్షన్లు ఉండటం, డొమెస్టిక్ గ్యాస్ను కమర్షియల్ అవసరాలకు మళ్లించడం వంటి అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం ఈ-కేవైసీని అప్డేట్ చేసుకోవాలని సూచిస్తుందన్నారు. దీనిద్వారా అర్హులైన నిజమైన లబ్ధిదారుల ఖాతాల్లోనే సబ్సిడీ జమ అయ్యేలా చూడొచ్చని భావిస్తోంది. ముఖ్యంగా పీఎం ఉజ్వల యోజన లబ్ధిదారులకు ఇది అత్యంత కీలకం. గ్యాస్ సబ్సిడీ పొందుతున్న వినియోగదారులందరూ తప్పనిసరిగా తమ ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం, చమురు సంస్థలు స్పష్టం చేశాయన్నారు. గడువులోగా కేవైసీ పూర్తి చేయకపోతే సబ్సిడీ ఆగిపోయే ప్రమాదంతో పాటు కనెక్షన్ తాత్కాలికంగా నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. పీఎం ఉజ్వల యోజన లబ్ధిదారులతో పాటు సాధారణ ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ ఉన్న వినియోగదారులందరూ ఈ కేవైసీని అప్డేట్ చేసుకోవాలన్నారు. ఒకే పేరు మీద ఉన్న నకిలీ,డబుల్ కనెక్షన్లను అరికట్టడడంతో పాటు అర్హులైన నిజమైన లబ్ధిదారులకే నేరుగా ఖాతాల్లో సబ్సిడీ డబ్బులు చేరేలా చూడటానికి ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ-కేవైసీ అంటే గ్యాస్ ఏజెన్సీల ముందు గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు చమురు సంస్థలు ఆధునిక సాంకేతికతను అందు బాటులోకి తెచ్చాయ న్నారు. స్మార్ట్ఫోన్ వినియో గదారులు ఆయా గ్యాస్ కంపెనీల అధికారిక యాప్లను వినియోగించుకుని కేవైసీ పూర్తి చేసుకోవచ్చన్నారు. భారత్గ్యాస్ కస్టమర్లు హలో బీపీసీఎల్ యాప్ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకుని, కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'ఆధార్ ఫేస్ ఆర్ డి యాప్'ను కూడా ఇన్స్టాల్ చేసుకుని, ఫేస్ అథెంటికేషన్ ద్వారా నిమిషాల్లో ఈ-కేవైసీ పూర్తి చేసుకోవచ్చన్నారు. స్మార్ట్ఫోన్ లేని వారు, లేదా యాప్ వాడటం రాని వారు నేరుగా తమ గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి బయోమెట్రిక్ ద్వారా పూర్తి చేయవచ్చు. వెళ్లేటప్పుడు తప్పనిసరిగా ఆధార్ కార్డ్, గ్యాస్ కనెక్షన్ పాస్ బుక్, ఆధార్తో లింక్ అయిన మొబైల్ నంబర్ తీసుకెళ్లాలి అన్నారు. అంతేకాకుండా సిలిండర్ డెలివరీ చేసే బాయ్స్ వద్ద ఉండే ప్రత్యేక యాప్ ద్వారా కూడా ఇంటి వద్దే ఈ-కేవైసీని ఉచితంగా అప్డేట్ చేసుకోవచ్చన్నారు. అనంతరం గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ దుంపల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ..కస్టమర్లు కేవైసీ చేసుకునేందుకు చివరి నిమిషం వరకు వేచి చూడద్దన్నారు. రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున వెంటనే మీ ఈ-కేవైసీని పూర్తి చేసుకోవాలని సూచించారు. గడువు సమీపిస్తున్న కొద్దీ సర్వర్ల మీద ఒత్తిడి పెరిగి సైట్లు క్రాష్ అయ్యే అవకాశాలు, ఏజెన్సీల వద్ద రద్దీ పెరిగే అవకాశాలు ఉంటాయి. కాబట్టి 15వ తేదీ వరకు వేచి చూడకుండా, వీలైనంత త్వరగా ఈ-కేవైసీని పూర్తి చేసి సబ్సిడీ ఆగిపోయే ముప్పును తప్పించుకోవాలని సూచించారు.

# మత దురహంకారం, కుల వివక్షత, సాంఘిక అసమానతలు లేని
## సమ సమాజ నిర్మాణం కోసం పోరాడుతాం

### ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ



**ఆత్మకూర్, ఆగస్టు 4 (జనం సాక్షి):** ఆత్మకూరు మండల కేంద్రంలో ఏపూరి వెంకటేశ్వర్రావు మాదిగ మాట్లాడుతూ ప్రజా సమస్యలను గుర్తించి ప్రజా పోరాటాలను నిర్మించాలి.మహనీయుల వారసత్వాన్ని ముందుకు నడపాలి.

అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల నిర్మాణ ప్రక్రియను చేపట్టాలి. నూతన తరాన్ని ఉద్యమంలోకి తీసుకొచ్చి శక్తివంతమైన సైన్యంగా తయారుచేసేందుకు ఎమ్మార్పీఎస్ శ్రేణులు శ్రమించాలి ఏపూరి వెంకటేశ్వర్ రావు మాదిగ అన్నారు మూడు దశాబ్దాలుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాజీలేని పోరాటం చేసి ఎస్సి వర్గీకరణను సాధించడమే కాకుండా మాదిగలతో పాటు పేద వర్గాల సంక్షేమం కోసం ఉద్యమాలు నడిపి పలు అనేక సంక్షేమ పథకాలు సాధించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం మత దురహంకారం, కుల వివక్షత, సాంఘిక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం పోరాడుతుందని, ప్రజా సమస్యలను గుర్తించి బలమైన ప్రజా పోరాటాలను నిర్మిస్తుందని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఇంచార్జి ఏపూరి వెంకటేశ్వర్ రావు మాదిగ అన్నారు.ఆత్మకూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ , ఎమ్మెస్పి అనుబంధ విభాగాల జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి మండల ఇన్చార్జ్ నద్దునూరి రఘు కుమార్ మాదిగ సభ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపూరి వెంకటేశ్వర్ రావు మాదిగ మాట్లాడుతూ... ఈదేశంలో దుర్మార్గమైన కుల వ్యవస్థ ఉండడం వలన వివక్షతకు గురై పేదరికంలోనే మిగిలిపోయామని, అణగారిన వర్గాల ఆర్థిక ఎదుగుదలకు పేదరికన్ని నిర్మూలించేందుకు ఉద్యమించాలని అన్నారు. రాజకీయ చైతన్యాన్ని సృహను విడువకుండా బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాలని అందుకు గ్రామ స్థాయిలో అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పోరాడాలని అన్నారు.ఎమ్మార్పీఎస్ అన్ని అనుబంధ విభాగాల కమిటీలు రద్దు ఐనా సందర్భంగా నూతన గ్రామ కమిటీలు ఏర్పాటు చేసుకొని అన్ని అనుబంధ విభగాలను సంస్థగతంగా పునరనిర్మాణం చేసుకొని శక్తివంతంగా తయారు చేయాలని అన్నారు. నూతన విద్యార్థి, యువ తరాన్ని ఉద్యమంలోకి తీసుకోచ్చి క్షేత్ర స్థాయిలో శ్రమించాలని పిలుపునిచ్చారు.మహనీయుల ఆశయాల సాధనకి, పీడిత వర్గాల విముక్తికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన ఉద్యమ కార్యాచరణ విజయవంతం కోసం నాయకులందరు పనిచేయాలని, నూతన కమిటీలు, అన్ని గ్రామాలు, మండలాలు, జిల్లా కమిటీలను ఏర్పాటు చేసుకొని బలంగా తయారు కావాలని అందుకు శ్రేణులు గ్రామాలకు తరలాలని కోరారు.ఈ కార్యక్రమంలోఎమ్మెస్పి మాజీ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి. కో ఇన్చార్జిలు హర్షం సుధాకర్ మాదిగ, వేల్పుల గణేష్ మాదిగ కొమ్ముల సురేష్ మాదిగ, పెద్దాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలుకటి అనిల్ మాదిగ,ఎలకటి బాలరాజు, హర్షం రాజుకర్ మాదిగ, హర్షం విక్రమ్ మాదిగ, హర్షం సతీష్ మాదిగ, హర్షం ప్రశాంత్ మాదిగ, నాగారపు మొగిలి మాదిగ, నదునూరి రాజు మాదిగ, హర్షం రంజిత్ మాదిగ, కొడపాక రాజు మాదిగ, హర్షం కళ్యాణ్ మాదిగ, కలకోటి రాజేష్ మాదిగ, హర్షం బిక్షపతి మాదిగ, హర్షం పవన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

# మామిండ్లపల్లెలో తల్లిపాల వారోత్సవాలు



**చెన్నారావుపేట, ఆగస్టు 4( జనం సాక్షి):** మండలంలోని అమీనాబాద్ గ్రామంలోని మామిండ్లపల్లెలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. మంగళవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తల్లిపాలు, ముర్రుపాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్రు పాలు తప్పకుండా తాగించాలని ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సంధ్యారాణి, ఆయా సిందూజ, వైద్యాధికారిని యమున, ఏఎన్ఎం పుష్పలత, ఆశా కార్యకర్త రమాదేవి, గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

# టైలరింగ్ సెంటర్ ను సందర్శించిన
## జిల్లా అడిషనల్ కలెక్టర్ శేషాద్రి



**ఆత్మకూర్, ఆగస్టు 4 (జనం సాక్షి):** హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ శేషాద్రి ఆత్మకూరు మండలంలోని టైలరింగ్ సెంటర్స్ ను సందర్శించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్కూల్ పిల్లలకి రెండు జతల యూనిఫామ్స్ కుట్టిస్తుంది అందులో భాగంగా మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యుల చేత ఈ యూనిఫామ్స్ కుట్టిస్తుంది. ఈ సందర్భంగా టైలరింగ్ సెంటర్స్ ను, మండల సమాఖ్య కార్యాలయంలో కాజా, బటన్స్ మిషన్స్ ను అడిషనల్ కలెక్టర్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, డిపిఎం రాజేంద్రప్రసాద్ , ఏపీఎం సుజాత , సీ సీ లు పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి
## ఎస్ఎఫ్ఐ



**చెన్నారావుపేట, ఆగస్టు 4( జనం సాక్షి):** 6 తేదీన జరిగే చలో ఇందిరా పార్క్ మహాధర్నా విజయవంతం చేయండి బొచ్చు కళ్యాణ్ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు.6 తేదీన జరిగే హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించే హాలో విద్యార్థి చలో హైదరాబాద్ మహా ధర్నాను విజయవంతం చేయాలన్నారు. పదివేల కోట్ల స్కాలర్షిప్ లను ఫీజు బకాయిలను విడుదల చేయాలి. ప్రవేట్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా తీవ్రమైన ఇబందికి గురి చేస్తున్న కళాశాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి అన్నారు.విద్యార్థులు ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్ జిల్లా కమిటీ సభ్యుడు సన్నీ ఎస్ఎఫ్ఐ నాయకులు అజయ్ విజయ్ అరుణ్ కుమార్ సందీప్ వినయ్ తదితరులు పాల్గొన్నారు

# ఆధునిక ప్రాణరక్షక ఆశాకిరణం సీఆర్ఆర్‌టి

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు సీఆర్ఆర్‌టి ఒక వరం...మెడికవర్ వైద్యుల వెల్లడి




**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 4 జనంసాక్షి** అవయవాల పనితీరు దెబ్బతిని ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగులకు కంటిన్యూస్ రీనల్ రీప్లేస్‌మెంట్ ట్రీట్‌మెంట్ (సీఆర్ఆర్‌టీ) ఆధునిక ప్రాణరక్షక చికిత్సగా నిలుస్తోందని,సాధారణ డయాలసిస్‌ను తట్టుకోలేని అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగులకు ఈ చికిత్స ఆశాకిరణంగా మారుతోందని కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ , నెఫ్రాలజిస్టు డాక్టర్ రాంచందర్, క్రిటికల్ కేర్ నిపుణుడు డాక్టర్ ఉపేందర్ రెడ్డి, ఎమర్జెన్సీ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు మంగళవారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నార్త్ ఇన్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. సీఆర్ఆర్‌టీ యంత్రం పనితీరు, వినియోగం, ప్రయోజనాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు వివరించారు. తీవ్ర అనారోగ్యంతో ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగుల్లో మూత్రపిండాల పనితీరు ఒక్కసారిగా దెబ్బతినడం సాధారణమేనని, అలాంటి సమయంలో సాధారణ డయాలసిస్‌ను తట్టుకునే పరిస్థితి చాలామందికి ఉండదని వైద్యులు తెలిపారు. అలాంటి అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో సీఆర్ఆర్‌టీ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ అత్యాధునిక యంత్రం ద్వారా రోగికి అవసరమైన బీపీ మందులను కొనసాగిస్తూ 24 గంటలపాటు నిరంతరాయంగా డయాలసిస్ నిర్వహించవచ్చని వివరించారు. దీంతో శరీరంలోని వ్యర్థ పదార్థాలు, విషతుల్యాలు, అదనపు ద్రవాలు క్రమంగా తొలగిపోవడంతో రోగి శరీరంపై ఒత్తిడి తగ్గుతుందని చెప్పారు. సీఆర్ఆర్‌టీ చికిత్స వల్ల గుండె, ఊపిరితిత్తులు, కాలేయం వంటి కీలక అవయవాలపై అదనపు భారం పడకుండా కాపాడటంతో పాటు అవి తిరిగి సాధారణ స్థితికి చేరుకునేందుకు అవకాశం పెరుగుతుందని వైద్యులు వెల్లడించారు. రోగి శారీరక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని నెమ్మదిగా, నిరంతరాయంగా చికిత్స అందించడం ఈ విధానంలోని ప్రత్యేకత అని తెలిపారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో సీఆర్ఆర్‌టీ యంత్రాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ఇప్పటివరకు పలువురు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగులను వైద్య బృందం సమిష్టి కృషితో కాపాడగలిగామని వారు వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో సమయానికి సరైన చికిత్స అందించడం, నిపుణుల పర్యవేక్షణలో ఆధునిక వైద్య సాంకేతికతను వినియోగించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా బహుళ అవయవాల పనితీరు దెబ్బతిన్న రోగుల చికిత్సల్లో సీఆర్ఆర్‌టీ కీలకంగా మారిందని వివరించారు. మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, హరీష్ పబ్బ సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

# పని చేసిన ఆసుపత్రిని మర్చిపోలేదు

## రూ.1 లక్ష ఈసిజి వాటర్ ప్యూరిఫయర్ బహుకరించిన మాజీ డాక్టర్



**ముధోల్, ఆగస్టు 04 (జనం సాక్షి)** 50 ఏళ్ల తర్వాత కూడా తాను సేవలందించిన ఆసుపత్రిని గుర్తుంచుకున్న ఓ మాజీ వైద్యురాలి చొరవ అందరినీ ఆకట్టుకుంటోంది. నిర్మల్ జిల్లా ముదోల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి 1974–76 మధ్య కాలంలో వైద్యురాలుగా పనిచేసిన డా. కళ్ళకోట కళావతి తన పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ లక్ష రూపాయల విలువైన సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.మంగళవారం ముదోల్ ఆసుపత్రిని సందర్శించిన ఆమె రూ.1 లక్ష విలువైన ఇజి+ మిషన్ మరియు శుద్ధమైన తాగునీటి కోసం వాటర్ ప్యూరిఫయర్ ను ఆసుపత్రికి బహుకరించారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చిన సందర్భంలో 50 ఏళ్ల క్రితం తాను తొలిసారిగా డాక్టర్ గా అడుగుపెట్టిన ఈ ఆసుపత్రిని సందర్శించి ఈ విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. అనిల్ కుమార్‌లి, డా. మల్లికార్జున, సిబ్బంది ఆమె సేవాభావాన్ని అభినందించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు ఈ పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.అప్పటి రోజులను గుర్తుచేసుకున్న డా. కళావతి "ఈ ఆసుపత్రిలోనే నా వైద్య ప్రస్థానం మొదలైంది. ఇక్కడి ప్రజలకు ఏదైనా చేయాలనే కోరికతో ఈ చిన్న సహాయం చేశాననీ పేర్కొన్నారు.

## అమాయకపు ఆదివాసులను కొట్టిన ఫారెస్ట్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి




**మావల ఆగస్ట్ 05 ( జనం సాక్షి)** అమాయక ఆదివాసులపై దాడి చేసిన అటవీ శాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ఇంధన్ పల్లి నాయకపు గూడ కు చెందిన ఐదుగురు యువకులను వాగులో చేపలు పడుతున్నారన్న కారణంతో అటవీ శాఖ రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ మరియు ఆయన సిబ్బంది దాడి చేసి ఇష్టముచ్చినట్లు వీపులపై చేతులపైన కర్రలతో కొట్టారని అన్నారు. ఒక యువకుని చేతి వేలు విరిగొట్టారనీ తెలిపారు. యువకులపై దాడిచేసిన ఫారెస్ట్ అధికారులను వెంటనే ప్రభుత్వం సస్పెండ్ చేయాలనిలేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. గతంలో కూడా 10 మంది మహిళలను ఈ చేపల వేట చేసినందుకు రోజంతా రేంజ్ ఆఫీస్‌లో బంధించి సాయంత్రం గొడవ అనంతరం విడిచిపెట్టారనీ అన్నారు. ఈ విధంగా ఆదివాసులపై ఫారెస్ట్ అధికారుల దాడులు దౌర్జన్యాలు అధికమైనాయని తెలిపారు . ఏజెన్సీ ప్రాంతంలో ని వివిధ గ్రామాల్లో రోడ్లు ఇండ్ల నిర్మాణాలు, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సప్లై కాకుండా అడ్డుకొని, గ్రామాల అభివృద్ధికి అటంకంగా ఈ ఫారెస్ట్ అధికారుల తయారయ్యారని విమర్శించారు . వెంటనే రేంజ్ అధికారి లక్ష్మీనారాయణను సస్పెండ్ చేయాలి. అన్యాయంగా ఆదివాసీ యువకులపై దాడి చేసి గాయ పరిచిన ఫారెస్ట్ రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ మరియు సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేసి, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసులపై ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపకపోతే తీవ్రమైన పోరాటాలుంటాయని ఆయన తెలియాజేశారు .

# కరెంట్ షాక్‌తో రైతు ఎద్దు మృతి



**రెబ్బెన,ఆగస్టు04(జనం సాక్షి):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం నారాయణపురం గ్రామంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం మరోసారి వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన రైతు పల్లె రవికి చెందిన ఎద్దు సోమవారం సాయంత్రం పొలం వద్ద కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. గ్రామంలో విద్యుత్ స్తంభాలు, తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని, పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదని గ్రామస్తులు ఆరోపించారు. ఈ రోజు ఎద్దు మృతి చెందిందని, రేపు మనిషి ప్రాణాలు పోతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. మృతిచెందిన ఎద్దుకు నష్టపరిహారం అందించడంతో పాటు నిర్లక్ష్యానికి బాధ్యులైన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# పుస్తక పఠనంతో విద్యార్థుల్లో నేర్చుకునే ఆసక్తి పెరుగుతుంది

### కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ బ్యూరో, ఆగస్టు 4 (జనంసాక్షి):** చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పుస్తక పఠనాన్ని అలవాటు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. మంగళవారం సోన్ మండల కేంద్రంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన విద్యార్థుల హాజరు, బోధన తీరు, మధ్యాహ్న భోజనం, పాఠశాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్ కథలు చదివించి ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను పరీక్షించారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులను అభినందిస్తూ పెన్నులను బహుమతిగా అందజేశారు. ప్రతిరోజూ విద్యార్థులతో కొంత సమయం తెలుగు, ఇంగ్లీష్ పుస్తకాలు చదివిస్తే భాషా పరిజ్ఞానం, సబ్జెక్టులపై అవగాహన పెరుగుతుందని ఉపాధ్యాయులకు సూచించారు. సరికొత్త బోధనా విధానాలతో విద్యార్థుల్లో నేర్చుకోవాలనే ఆసక్తి పెంపొందించాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ పదో తరగతి విద్యార్థులతో భౌతిక శాస్త్రంలోని దర్పణాల పాఠంపై ప్రశ్నలు అడిగి వారి అవగాహనను పరిశీలించారు. పాఠ్యాంశాలను నిత్యజీవితంతో అనుసంధానం చేసుకుని చదివితే విషయాలు సులభంగా అర్థమవడంతో పాటు ఎక్కువకాలం గుర్తుంటాయని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడంతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ సంతోష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్ల పంపిణీ




**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 04(జనంసాక్షి):** పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సుమారు 50 మంది విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ సయ్యద్ అఫ్జల్ లాడెన్ ఆధ్వర్యంలో స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తవక్కల్ పాఠశాల వ్యవస్థాపకుడు అబ్దుల్ మజీద్ 63వ జయంతి సందర్భంగా విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యా, సామాజిక సేవల ద్వారా పేద విద్యార్థులకు అండగా నిలిచి, సమాజానికి విశేష సేవలు మజీద్ అందించారని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లిపాలే అమృతం

### ఐసీడీఎస్ సూపర్వైజర్ సరోజ



**రేగొండ ఆగస్టు 04 (జనం సాక్షి):** బిడ్డ శారీరక, మానసిక వికాసానికి తల్లిపాలు దోహదపడతాయని ఐసీడీఎస్ సూపర్వైజర్ సరోజ అన్నారు. మంగళవారం రేగొండ నాల్గవ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్ సరోజ మాట్లాడుతూ తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో తల్లిపాలు ఎంతో కీలకమని వివరించారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తప్పనిసరిగా ముర్రు పాలు పట్టాలని పిలుపునిచ్చారు. తల్లిపాలు బిడ్డను అనేక రకాల వ్యాధుల నుండి కాపాడుతాయని, ముర్రు పాలు పిల్లల జీర్ణశయాన్నీ శుభ్రపరుస్తాయని తెలిపారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నామాల రజిత, సర్పంచ్ వారణాసి మౌనిక, ఏ ఎన్ ఎం యాదలక్ష్మి, ఆయా శ్రీలత,ఆశ కార్యకర్తలు సుభద్ర,హసీనా,రజిత,స్వప్న,మహిళ సంఘం అధ్యక్షురాలు సుమలత, రజిత,వార్డు సభ్యురాలు తడుక ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్య సేవల బలోపేతానికి ఆశా కార్యకర్తలు కీలకంగా పనిచేయాలి

**వెంకటాపూర్(రామప్ప),ఆగస్టు4(జనంలసాక్షి):-** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య కార్యక్రమాల విజయవంతమైన అమలుకు ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సమావేశంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధీర్,జిల్లా క్షయవ్యాధి నియంత్రణ కార్యక్రమ అధికారి డాక్టర్ రవితేజ పిలుపునిచ్చారు. ఆశా కార్యక్రమంలో భాగంగా మంగళవారం వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ ఈ నెల ఆశా కార్యకర్తలు గ్రామస్థాయిలో చర్చించాల్సిన అంశాల్లో భాగంగా యుక్తవయస్సు బాలబాలికల్లో రక్తహీనత (ఎనీమియా)నివారణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. యుక్తవయస్సులో రక్తహీనత వల్ల శారీరక, మానసిక ఎదుగుదల దెబ్బతినడంతో పాటు చదువులో ఏకాగ్రత తగ్గడం, భవిష్యత్తులో గర్భధారణ సమయంలో తల్లి--శిశు ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. ఐరన్--ఫోలిక్ యాసిడ్ మాత్రల వినియోగం,పోషకాహారం, ఆకుకూరలు, పప్పుధాన్యాలు,గుడ్లు, చిరుధాన్యాల వినియోగంపై కుటుంబాలకు అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి కుటుంబం అలవాటు చేసుకోవాలని,భోజనానికి ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత తప్పనిసరిగా సబ్బుతో చేతులు కడుక్కోవడం, సురక్షిత తాగునీటిని వినియోగించడం, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా,చికున్‌గున్యా,వైరల్ జ్వరాలు, అతిసారం వంటి సీజనల్ వ్యాధులు అధికంగా ప్రబలే అవకాశం ఉన్నందున ఆశా కార్యకర్తలు ఇంటింటికీ ఫీవర్ సర్వే నిర్వహించి జ్వర లక్షణాలు ఉన్న వారిని వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు తరలించాలని సూచించారు. గ్రామపంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకొని దోమల నివారణ చర్యలు, పారిశుద్ధ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. జిల్లా క్షయవ్యాధి నియంత్రణ కార్యక్రమ అధికారి డాక్టర్ రవితేజ మాట్లాడుతూ టీబీ ముక్త్ అభియాన్--2.0 కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామాన్ని టీబీ రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గ్రామాల్లో క్షయవ్యాధిపై విస్తృత అవగాహన కల్పిస్తూ రెండు వారాలకుపైగా దగ్గు, బరువు తగ్గడం,రాత్రిపూట చెమటలు పడటం వంటి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి స్పూటమ్ పరీక్షలు, ఛాతీ ఎక్స్‌రే ద్వారా



నిర్ధారణ కోసం ప్రత్యేక శిబిరాలకు పంపించాలని సూచించారు. ఈ నెల 6వ తేదీన పెద్దాపూర్,10వ తేదీన గుర్రంపేట గ్రామాల్లో ప్రత్యేక టీబీ నిర్ధారణ శిబిరాలు నిర్వహించనున్నందున ప్రజలకు విస్తృత ప్రచారం చేసి అధిక సంఖ్యలో పాల్గొనేలా చూడాలని కోరారు. టీబీ నిర్ధారణ అయిన రోగులు ప్రభుత్వం ఉచితంగా అందించే మందులను పూర్తి కోర్సు వరకు క్రమం తప్పకుండా తీసుకునేలా ఆశా కార్యకర్తలు పర్యవేక్షించాలని తెలిపారు. ప్రజల సహకారంతో సమాజాన్ని టీబీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి, జిల్లా మాతా--శిశు సంరక్షణ కార్యక్రమ అధికారి డాక్టర్ సిహెచ్.శ్రీకాంత్ మాట్లాడుతూ గర్భిణులకు ఏడో నెల నుంచే తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని, ప్రసవం అనంతరం మొదటి గంటలోనే ముర్రుపాలు పట్టించడం వల్ల శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. తొలి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలని, అనంతరం వయస్సుకు తగిన పౌష్టికాహారంతో పాటు తల్లిపాలను కొనసాగించాలని సూచించారు. గ్రామాల్లో గర్భిణులు, బాలింతలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి తల్లి--శిశు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని కోరారు. అక్టోబర్ నెల వరకు వివిధ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాడిశెట్టి శ్రీనివాస్,డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ ములుగు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆశా కార్యకర్తలు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులకు తల్లిపాలు ఎంతో శ్రేష్టం

### గొల్లవాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండెం రాజు

**ఆత్మకూర్, ఆగస్టు 4 (జనం సాక్షి):** చిన్నారులకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని ఎంపీపీఎస్ ఆత్మకూరు( గొల్లవాడ) పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండెం రాజు అన్నారు. మంగళవారం తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల (గొల్లవాడ )ఆవరణలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ప్రధానోపాధ్యాయులు పెండెం రాజు మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తారీకు నుంచి ఏడో తారీఖు వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నారని ఇట్టి వారోత్సవాలలో తల్లిపాల ప్రాముఖ్యతను అందరు గుర్తించాలని అన్నారు.. తల్లిపాలు తాగడం వలన చిన్నారులలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, చిన్నారుల ఎదుగుదలకు ఇది ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. ముర్రిపాలపై తల్లులలో కొంత అపోహ ఉందని కానీ ఇవి చినారుల శారీరక ఎదుగుదలకు మంచి పోషకాలు అందిస్తాయని అన్నారు .. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దేవమ్మ, వాణి




అంగన్వాడి ఆయా సరోజన చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

## గుంతల మయంగా ప్రధాన రహదారి



**మొగుళ్లపల్లి, ఆగస్టు 04( జనం సాక్షి):** ఇటీవల కురిసిన చిరుజల్లులకే రోడ్లు గుంతలమయంగా మారడంతో వాహనదారులు, ప్రయాణికులకు ఇక్కట్లు తప్పడం లేదు. మొగుళ్లపల్లి మండల కేంద్రం లోని కొరికి శాల నుండి ములకలపల్లి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారిపై అక్కడకక్కడ భారీ గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు,వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి వచ్చింది. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ గుంతల రోడ్డు జనం సాక్షి రిపోర్టర్ కంటపడింది.


## జూనియర్ అసిస్టెంట్ కిరణ్ మై కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ జిల్లానాయకులు



**టేకుమట్ల ఆగస్టు 04 జనంసాక్షి** టేకుమట్ల మండలం దుబ్యాల గ్రామానికి చెందిన కీ శే సంగి కిరణ్మయి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా నాయకులు రేణుకుంట్ల సంపత్ అక్కల రాజయ్య రేణుకుంట్ల శంకర్ అంబాల సారయ్య పాల శంకర్ బొజ్జపల్లి ప్రభాకర్ అనంతరం వారు మాట్లాడుతూ మృతురాలి కుటుంబ సభ్యులు ఎవరు అధైర్యపడవద్దని భరోసా కల్పించారు మృతురాలు కుటుంబ సభ్యులకు ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అధికారుల నిర్లక్ష్యమా లేక కాంట్రాక్టర్ నిర్లక్ష్యము

### కరెంట్ పోల్ వేశారు కలెక్షన్ ఇచ్చుడు మరిచిన విద్యుత్ సిబ్బంది.!



**చిట్యాల, ఆగస్టు 04 ( జనం సాక్షి):** చిట్యాల మండల కేంద్రంలో ప్రధాన దారి వెంబడి రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ వైర్లు వేలాడుతూ ఉండడంతో వచ్చే వాహనాలకు అడ్డుగా మారుతుందని చాలా పత్రికలలో రావడంతో ఇటీవల అధికారులు రోడ్డుకిరువైపులా కరెంట్ పోల్స్ ఉండాలని గత నాలుగు నెలల కిందట పోల్స్ వేశారు. కానీ ఇంతవరకు లైన్ ఇవ్వడంలో అలసత్వం వహిస్తున్నారు. దీంతో ప్రజలు ఇది అధికారుల తప్పిదామా లేక కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా అని గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి వెంటనే లైన్ కనెక్షన్ ఇవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# కమిషనర్ మురళీకృష్ణపై చర్యలు తీసుకోవాలి

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజారమేష్.

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 04(జనంసాక్షి):** క్యాతనపల్లి మున్సిపాలిటీలో రాజకీయ వివాదం మరింత ముదిరింది. మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ వ్యవహారశైలిపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు డా. రాజారమేష్ మాట్లాడుతూ ప్రజలను, ప్రజాప్రతినిధులను, మున్సిపల్ అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్న కమిషనర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. చైర్‌పర్సన్, కౌన్సిలర్ల తీర్మానాలను పట్టించుకోవడం లేదని, అధికారులకు మెమోలు జారీ చేస్తూ భయపెడుతున్నారని విమర్శించారు. కమిషనర్‌పై గతంలో వచ్చిన అవినీతి ఆరోపణలను ప్రస్తావిస్తూ, వెంటనే ఆయనను బదిలీ చేసి ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కమిషనర్ పై ఇచ్చిన ఫిర్యాదులపై పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని,



అవసరమైతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి లీగల్ సెల్ ద్వారా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి బెదిరింపులకు భయపడకుండా చైర్‌పర్సన్, పోలీసు శాఖ లేదా జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించాలని సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కంభగోని సుదర్శన్ గౌడ్,రామిడి కుమార్, పలువురు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువకులపై దాడికి పాల్పడిన అటవీ శాఖ అధికారులని సస్పెండ్ చేయాలి



**తాండూర్, ఆగస్టు 04(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని అటవీ డివిజన్ ఇంధన్ పల్లి నాయకపుగూడకు చెందిన ఆదివాసి యువకులపై దాడి చేసిన అటవీశాఖ రేంజి అధికారి లక్ష్మీనారాయణని సస్పెండ్ చేయాలని తెలంగాణ మానవ హక్కుల పరిరక్షణ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేపల వేటకు వెళ్లిన ఆరుగురు యువకులపై అధికారులు దాడి చేసి దుర్భాషలాడి అనంతరం యువకులను అదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అమాయకులైన ఆదివాసీ యువకులపై అధికారుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఫారెస్ట్ అధికారుల తీరును తెలంగాణ మానవ హక్కుల పరిరక్షణ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. అడవిని నమ్ముకుని జీవనం కొనసాగించే ఆదివాసీలపై అధికారులు ప్రతాపం ప్రదర్శించడం సరైనది కాదని అన్నారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు మరల పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం... రైతన్నల జీవితాలు ఆగం



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 04(జనంసాక్షి):** ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం నారాయణపూర్ నుండి పైకాజిగూడకు వెళ్లే త్రీ ఫేస్ విద్యుత్ లైన్ చాలా రోజులుగా పూర్తిగా దెబ్బతిని ఉంది. దీనితో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటలకు నీరు పెట్టుకునే సమయంలో త్రీ ఫేస్ కరెంట్ లేకపోవడంతో రైతులు లక్షల రూపాయల పెట్టుబడి నష్టపోతామనే భయంతో ఉన్నారు. ఈ సమస్య గురించి సంబంధిత విద్యుత్ అధికారులకు పలుమార్లు చెప్పినప్పటికీ ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు చెప్పినా స్పందించడం లేదని, క్షేత్రస్థాయికి అధికారులు రావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో రైతుల ఆగ్రహం రెబ్బెనలో త్రీఫేస్ కరెంట్ కటకట ప్రస్తుతం పంటలకు నీరు పెట్టుకునే సమయం కానీ త్రీఫేస్ కరెంట్ సరిగా రాకపోవడంతో బోర్లు, మోటార్లు నడవడం లేదు. ఫలితంగా పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత విద్యుత్ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా నామమాత్రపు పనులు చేసి వదిలేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఫిర్యాదులు చేసినా, ఫోన్ చేసినా సరైన స్పందన లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నారాయణపూర్ పైకాజిగూడ త్రీఫేస్ లైన్ ను యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేసి, రైతులకు సక్రమంగా కరెంట్ సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేసారు.

# బాసర సరిహద్దులో పోలీసుల ఉక్కుపాదం

## చెక్‌పోస్టులు, పికెట్లతో నేరాలకు చెక్



**బాసర, ఆగస్టు 04(జనం సాక్షి)** నేరగాళ్లకు పోలీసుల వార్నింగ్. జిల్లా సరిహద్దుల్లో నేరాలను కట్టడి చేసేందుకు పోలీసులు ఉక్కు కవచం ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాలతో భైంసా ఏఎస్పీ పర్యవేక్షణలో, బాసర సీఐ దీపక్ ఆధ్వర్యంలో మంగళవారం తెల్లవారుజామున భారీ ఆపరేషన్ నిర్వహించారు. మహారాష్ట్ర సరిహద్దులోని బిద్రెల్లి-ధర్మాబాద్ అలాగే బాసర-నయాగామ్ రహదారులపై ప్రత్యేక చెక్‌పోస్టులు, పికెట్లు ఏర్పాటు చేశారు. ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించి, అనుమానాస్పద వ్యక్తుల వివరాలను నమోదు చేశారు. అదే సమయంలో బాసర రైల్వే స్టేషన్ తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా తనిఖీలు చేపట్టారు. అనుమానిత వ్యక్తులను గుర్తించి వారి వేలిముద్రలను సేకరించారు. ఈ తనిఖీలు నేర నియంత్రణలో భాగంగా మాత్రమే కాకుండా, అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ఉద్దేశించినవని పోలీసులు తెలిపారు. ఇలాంటి ప్రత్యేక తనిఖీలు ముందు ముందు కూడా కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌లో పోలీసు సిబ్బంది అంతా పాల్గొన్నారు.

# భూ భారతి పోర్టల్ పై అవగాహన కలిగి ఉండాలి

## కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 04(జనంసాక్షి):** జూనియర్ అసిస్టెంట్లు భూ భారతి పోర్టల్‌లోని ప్రతి అంశము పై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ కె. హరిత అన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ భవనము నందు సమావేశ మందిరంలో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో అన్ని మండలాల జూనియర్ అసిస్టెంట్లకు భూ భారతి పోర్టల్ పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఏం. డేవిడ్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. జూనియర్ అసిస్టెంట్లు కేవలం తహశీల్దార్ కార్యాలయం లోని ధరణి వంటి బాధ్యతలే కాకుండా, భూ భారతి పోర్టల్‌లోని ప్రతి అంశము పై అవగాహన కలిగి ఉండాలన్నారు. కేవలం భూ భారతి ఆపరేటర్ పై ఆధారపడకుండా, కార్యాలయ పనులలో పాటు భూ భారతి పోర్టల్‌లో నిర్వహించవలసి ఉందన్నారు. భూ సేకరణ అంశాలు, దరఖాస్తులు, ఇతర అంశాలు ఏ పనిని అప్పగించినా నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. భూ భారతి పోర్టల్‌లోని ప్రతి అంశమును అవగాహన చేసుకుని సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఎలాంటి పొరపాట్లు చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో భూ భారతి కోఆర్డినేటర్ రాము, రవికాంత్, జిలాని, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం అందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 04(జనంసాక్షి ):** ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. మంగళవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం తుంపెల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులు, మూత్రశాలలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాల, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను విద్య అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనంలో రుచికరమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల నమోదు 100 శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రతిరోజు విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. పాఠశాలకు గైర్హాజరయ్యే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకొని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో అనేక మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, సుశిక్షితులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందించడం జరుగుతుందని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్య బోధన చేయాలని తెలిపారు. విద్యార్థులకు ఈ నెల 15వ తేదీలోగా 2 జతల ఏకరూప దుస్తులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# రాజకీయాలకు అతీతంగా సహకరిస్తా

## సర్పంచ్‌లకు ఎమ్మెల్యే పవార్ భరోసా

**తానూరు, ఆగస్టు 04 (జనం సాక్షి)** గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా సర్పంచ్‌లు పనిచేయాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పిలుపునిచ్చారు. మంగళవారం తానూరు ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సర్పంచ్‌లు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందుతాయి. గ్రామాలు అభివృద్ధి చెందుతాయి" అని అన్నారు. సమావేశంలో సర్పంచ్‌లు లేవనెత్తిన సమస్యలను 45 రోజుల్లో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా సర్పంచ్‌లకు పూర్తి సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను ఎమ్మెల్యే సమక్షంలో చదివి వినిపించారు. సర్పంచ్‌లు తమ గ్రామాల్లోని సమస్యలను నేరుగా




అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమానికి ముందు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సర్పంచ్‌లు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగానికి పెద్ద పీట

**రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.మంత్రి సీతక్క**



**ములుగు ప్రతినిధి,ఆగష్టు 04(జనంసాక్షి).**రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగానికి అధిక నిధులు కేటాయిస్తూ పెద్ద పీట వేస్తున్నదని, పలు రకాల వ్యాధులతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం ఉదయం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలసి మంత్రి నూతన సదరం శిబిరం, యుడిఐడి భవనాన్ని, ఆక్సిజన్ ప్లాంట్, ఆర్థో, గైనిక్, జనరల్ సర్జరీ, ఈ ఎన్ టి విభాగాలకు సంబంధించిన నాలుగు ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య శాఖ మంత్రి దామోదర నరసింహ పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందని, రానున్న రోజులలో జిల్లా కేంద్రంలో ప్రత్యేక దయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, జిల్లా ఆసుపత్రి ఇరుకుగా ఉన్న కారణంగా మరో ఆసుపత్రి ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో కన్నా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందడం ఆశించదగ్గ విషయమని, ప్రైవేట్ హాస్పిటల్స్ కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, వైస్ చైర్మన్ ఆసియా షాహీన్, జిల్లా ఆస్పత్రి వైద్యాధికారి చంద్ర శేఖర్, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ వారి సౌజన్యంతో ఆర్పిఎల్ శిక్షణ కార్యక్రమం



**ఆత్మకూర్, ఆగస్టు 4 (జనం సాక్షి):**ఆత్మకూర్ మండలం పెద్దాపురం రైతు వేదిక వద్ద ఆత్మ వారి సౌజన్యంతో ఆర్ పి ఎల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా వ్యవసాయ సహాయ సంచాలకులు జలిగపు అవినాష్ వర్మ, మండల వ్యవసాయ అధికారి పొనుగోటి యాదగిరి , శాస్త్రవేత్త నర్సయ్య పాల్గొన్నారు.ఏడిఏ మాట్లాడుతూ రైతులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి అని రైతులకు సూచించారు.రైతులు తమ అవసరాలకు కావలసిన , కూరగాయలు ,పప్పులు రైతులే పండించుకోవాలని సూచించారు.రైతులు ఆవులు,బర్రెలు లేకుండా వ్యవసాయ చేయకూడదని పశువులతో కూడిన వ్యవసాయం లాభదాయకముగా ఉంటుంది అని తెలియచేశారు. శాస్త్రవేత్త నర్సయ్య మాట్లాడుతూ ఆరుతడి పంటలు కంది,పెసర,మినుములు, కొర్ర, జొన్న,సజ్జలు ,సాగుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుకటి రవి, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవళిక,నరేష్,ప్రదీప్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**



**వెంకటాపూర్(రామప్ప ),ఆగస్టు04(జనం సాక్షి):**-రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల నిర్వాణ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా కొనసాగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలో సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో రూ.2 కోట్ల 30 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నూతన భవనం తోపాటు అదనపు తరగతి గదులు, ప్రయోగశాల భవనాన్ని ఆమె మంగళవారం ములుగు జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితేనే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆమె సూచించారు.ప్రతి విద్యార్థికి కంప్యూటర్ విద్య ఎంతో అవసరమని,ప్రపంచంలో మానవుడు తలుచుకుంటే సాధ్యం కానిదేది లేదని అన్నారు. విద్యార్థులు గొప్ప చదువులు చదివి సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని ఆలోచించారు.ఉపాధ్యాయులు సైతం నూతన విద్యా బోధన చేసి విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు.ముఖ్యంగా రానున్న పరీక్ష ఫలితాలలో ములుగు జిల్లాను రాష్ట్రస్థాయిలోనే మొదటి స్థానంలో నిలిపేలా ఉపాధ్యాయులు,విద్యార్థులు శ్రమించాలని కోరారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థులు గొప్ప చదువులు చదివి సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని ఆలోచిం చారు.ఉపాధ్యాయులు సైతం నూతన విద్యా బోధన చేసి విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారుఅనంతరం మంత్రి సీతక్క విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,పంచాయతీ రాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, టూరిజం, డిఈ నటరాజ్, ఏఈ విజయ్ యాదవ్,డిఈఓ. సిద్ధార్థ రెడ్డి,డిఈ అరుణ్ కుమార్,ప్రత్యేక అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తల్లిపాలు పుట్టిన పిల్లలకు ఎంతో శ్రేయస్కరం

**లింగగిరి గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమార్**



**చెన్నారావుపేట, ఆగస్టు 4 ( జనం సాక్షి):** తల్లిపాలు పుట్టిన పిల్లలకు ఎంతో శ్రేయస్కరమని లింగగిరి గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమార్ అన్నారు. మండలంలోని లింగగిరి -1 అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ తల్లి పాల వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మెడబోయిన రజిత కుమార్ మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు తల్లిపాలు అత్యంత శ్రేష్టమైనవన్నారు.పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలను శిశువుకు మొదట తాగించాలన్నారు. వాటిలో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో తల్లులకు గుడ్లు, బాలమృతం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పడిదం కట్టస్వామి, వార్డు సభ్యురాలు ఇసంపెల్లి మమత, అంగన్వాడీ టీచర్ ఇసంపెల్లి పుల్లమ్మ , ఆయా కడగండ్ల పద్మ, తల్లులు , పిల్లలు, పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

**తక్షణసాయంగా 5వేల రూపాయలు అందజేత**



**మంగపేట, ఆగస్టు04 (జనంసాక్షి)**మండలంలోని పూరేడుపల్లి గ్రామానికి చెందిన కొడారి శారద అనారోగ్య సమస్యతో మృతి చెందింది. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకురాలు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పాయం అనిత తెలంగాణ రాష్ట్ర యువజన కార్యదర్శి కుంజా సూర్య కు తెలపగా వెంటనే దహన సంస్కారాలకు తక్షణ సాయంగా 5 వేల రూపాయల సాయం ప్రకటించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా పాయం అనిత మృతురాలి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి కుంజా సూర్య ప్రకటించిన తక్షణ సాయం రూ. 5,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పూణెం నర్సయ్య, తాటి వరదయ్య, ఎస్.కె అజ్మత్, బొజ్జ నరేష్, సింగ నరసింహారావు, తోలేం నాగబాబు, పూనం హేమంత్, తిరుపతి, పెద్దల నరేష్, పూణెం సుష్మిత, నరసమ్మ, వాసంపల్లి రజిత, ఎస్.కె ఆస్మా, వాసంపల్లి పెద్ద రజిత, పూణెం శోభారాణి, ఎట్టి పార్వతి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## రామప్పలో అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి సీతక్క



**వెంకటాపూర్(రామప్ప ),ఆగస్టు 04(జనం సాక్షి ):**-వెంకటాపూర్ మండలం పాలంపేటలో గల రామప్ప దేవాలయ పరిసరాల్లో ప్రసాద్ పథకం కింద రూ.61.99 కోట్ల వ్యయంతో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సీతక్క అక్కడ జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా సీతక్క మాట్లాడుతూ...నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.అంతేకాకుండా నాణ్యత ప్రమాణాలతో పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆమె సూచనలు చేశారు. సంబంధిత శాఖ అధికారులు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,పంచాయతీ రాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి,టూరిజం డి.ఈ నటరాజ్,ఏఈ విజయ్ యాదవ్ తోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అందరూ కృషి చేయాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ సుకుమారి



**భీమిని ఆగస్టు4 జనం సాక్షి** గ్రామీణ ప్రాంతాల్లో వర్షాకాలం అదృష్ట పారిశుద్ధ్యం త్రాగునీరు మరియు ఇతర సమస్యలపై దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సుకుమారి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానమైన సమస్య లైన అంతర్గత రహదారుల నిర్మాణం త్రాగునీరు మురికినీటి కాలువల నిర్మాణం వీధి దీపాల ఏర్పాటు వివిజి రాంజీ పథకంలో వందరోజుల పని కల్పించడం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించేలా అంగన్వాడీలు కృషి చేయాలని గ్రామపంచాయతీలో కార్యదర్శులు ముఖ్యపాత్ర వహించి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సక్రమంగా పనిచేయాలని సర్పంచులు కూడా కార్యదర్శులకు సహకరించాలని అన్నారు. విద్యాబోధనపై ఉపాధ్యాయులు దృష్టి సారించి విద్యార్థులకు మంచి విద్య బోధన అందించాలని సూచించారు వర్షాకాలం దుష్ట విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా నిరంతరం పర్యవేక్షిస్తుండాలని అన్నారు. ఏ సమస్య ఉన్న ఎమ్మెల్యే దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వచ్చేలా ఎంపీడీవో ప్రత్యేక అధికారి ముందుండాలని సూచించారు. సమావేశ అనంతరం తొలిసారిగా సమావేశానికి వచ్చిన మార్కెట్ కమిటీ చైర్మన్ సుకుమారిని శాలువాలతో ఘనంగా సన్మానించి పూల బోకే అందజేశారు.

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌ను సమావేశానికి పిలువని ఎంపీడీవో

మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశానికి బెల్లంపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ను ఆహ్వానించిన ఎంపీడీవో రమేష్ స్థానికంగా ఉంటున్న వైస్ చైర్మన్ రవీందర్రావును ఆహ్వానించకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రోటోకాల్ ప్రకారం చైర్మన్ ఆహ్వానించినప్పుడు వైస్ చైర్మన్‌ని కూడా ఆహ్వానించాలని తెలియదా లేక తెలిసే సమావేశానికి ఆహ్వానించలేదు అనేది ప్రశ్నార్థకం. ఇదే విషయం ఎంపీడీవోను వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు ఇచ్చారు మొదట ప్రోటోకాల్ లో వైస్ చైర్మన్ ఆహ్వానించాలని లేదని అంటూనే గుర్తు లేదని ఏమి అనుకోవద్దని అనడంలోని అంతర్యం ఏమిటి అన్ని శాఖల అధికారులకు సర్పంచులకు సమాచారం ఇచ్చిన ఎంపీడీవో చైర్మన్కు ఇవ్వకపోవడం కావాలని ఈ పని చేసినట్లుగా కనిపిస్తోంది. ఈ చర్యతో వైస్ చైర్మన్ ను అవమానించాలని ఉద్దేశంతోనే చేసినట్లుగా కనిపిస్తోంది. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సాధించి మరో మారు ఇలాంటివి పోరాటం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి జగన్మోహన్ రెడ్డి ఎంపీడీవో రమేష్ ఎంపీ ఓ మహేష్ సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు తాగించాలి




**నెరడిగొండ ఆగస్టు4(జనంసాక్షి):** పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లి ముర్రుపాలు తాగించాలని నెరడిగొండ సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ అన్నారు.మంగళవారం రోజున మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్‌లో నిర్వహించిన అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో సర్పంచి ఏలేటి నీలిమ రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తల్లిపాలు ప్రాముఖ్యత,బిడ్డ పుట్టిన గంటలోపే పాలు పట్టాలని,మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు పట్టడంపైఐసిడిఎస్ సూపర్వైజర్ సుమలత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏలేటి నీలిమా రవీందర్ రెడ్డి,గోతి గులాబ్ సింగ్ సాబ్లె సంతోష్ సింగ్, అంగన్వాడీ టీచర్లు భూమవ్వ శ్రీలత రాణి అరుణ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ సమావేశం



**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 04(జనంసాక్షి):** క్యాతనపల్లి మున్సిపాలిటీలోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో గల యోగా హాల్‌లో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ సమావేశానికి జిల్లా ఇంచార్జ్ లింగంపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్వరలోనే క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎంఎస్ఎఫ్ మున్సిపాలిటీ కమిటీని ప్రకటించారు. మున్సిపాలిటీ ఇన్చార్జిగా మారపల్లి సాయికుమార్, కో-ఇన్చార్జిలుగా రేణికుంట్ల సాయి అఖిల్, కవంపల్లి ప్రవీణ్, రేణికుంట్ల విద్యాసాగర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన బాధ్యులను నాయకులు అభినందిస్తూ, ఫెడరేషన్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు ఆర్మూల్ల పోశం, కౌన్సిలర్లు కొప్పర్తి రాజశేఖర్, మంతిని మల్లమ్మ, ఎమ్ ఎస్ పి నాయకులు ఎల్లేసాని శ్రీనివాస్, దొమ్మటి రాజు, ఎంఈఎఫ్ నాయకులు ఎల్లేసాని అజయ్, రాచర్ల తారక్, గుడిసెల హసీన్, కిరణ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలను పట్టించుకోని పంచాయతీ సిబ్బంది

### బురదమయమైన రహదారిని బాగుపరుచుకున్న స్థానికులు



**భీమిని ఆగస్టు 4 జనం సాక్షి** గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం పంచాయతీ సిబ్బంది పూర్తిస్థాయిలో విఫలమైనట్లుగా కనిపిస్తోంది. మండల కేంద్రంలోని బీసీ కాలనీ బారే వాడలోని బుచ్చు మేర ఇంటి పక్కనుండి అవుతల ఇండ్లకు వెళ్లడానికి గతంలో స్వంత ఖర్చులతో మట్టి రోడ్డు నిర్మాణం చేసుకున్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఈ రహదారి మొత్తం బురదమయంగా మారి నడవలేని పరిస్థితి నెలకొంది. దీంతో స్థానికులు ఎడ్లబండపై బండలను తెచ్చుకొని రహదారిని బాగుపరచుకుంటున్నారు. మండల పరిషత్ కార్యాలయానికి కూట కూతవేటు దూరంలో ఉన్న ఈ కాలనీ అధికారులకు మాత్రం కనిపించకుండా పోయింది. స్థానిక సర్పంచు మా సమస్యలపై పట్టించుకోవడంలేదని పలుమార్లు రహదారి విషయం సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చిన చూసి చూడనట్లు వ్యవహరించడంతో గత్యంతరం లేక బురదమయమైన రహదారిని బాగుపరచుకోవడం జరిగిందని స్థానికులు ఆవేదన చెందుతూ తెలిపారు. అంతర్గత రహదారులు నిర్మాణం చేయడంలో శ్రద్ధచూపాల్సింది పోయి సమస్యను ఆయన దృష్టికి తెచ్చిన పట్టించుకోవడం లేదంటే ప్రజల పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అర్థమవుతుందని కాలనీవాసులు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ సమస్యపై స్పందించి పరిష్కరించేలా చూడాలని కోరుతున్నామని కాలనీవాసులు అంటున్నారు

# అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి



**కాసిపేట ఆగస్టు 04 ( జనం సాక్షి )** కొత్త పెన్షన్ల దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని, ట్రైని డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, అధికారులకు సూచించారు. మంగళవారం కాసిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ట్రైని డిప్యూటీ కలెక్టర్, డిపిఎం పెన్షన్స్ డిఆర్ డిఏ, అన్నజీ, చేయూత వివిధ రకాల పెన్షన్ ల పంపిణీ జరుగుతున్న తీరును మరియు కార్యాలయంలో కొత్త పెన్షన్ ల వితంతు,వృదాప్య వికలాంగుల ,ఒంటరి మహిళ చేసుకొన్న దరఖాస్తులను పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని తెలిపారు . కాసిపేట మండలంలో మొత్తం నర్సరీ టార్గెట్ వివరాలు పంపిణీ వివరములు తెలుసుకున్నారు. మునగ చెట్లు పెంచాలని వాటి వల్ల ఉపయోగాలు ప్రజలకు వివరించాలని తెలియ చేశారు. ఆయన వెంట ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్, ఎంపీ ఓ సఫ్దర్ అలీ, సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మీ నారాయణ, ఏపీవో నవీన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# కంపెనీ మూసివేస్తే మరణమే శిరణ్యం

### బచ్చన్నపేట బీడీ కార్మికుల ఆవేదన




**బచ్చన్నపేట ఆగస్టు 4 ( జనం సాక్షి):** బచ్చన్నపేట మండల కేంద్రంలోని దేశాయి బీడీ కంపెనీ మూసివేస్తే మరణమే శరణ్యమని బీడీ కార్మికులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని దేశాయి బీడీ కంపెనీ ముందు నిరాహార దీక్ష చేపట్టారు. అనంతరం సీనియర్ బీడీ కార్మికులు పోచంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ 1984లో ప్రారంభమైన ఈ సెంటర్, దశాబ్దాలుగా తమ కష్టంతోనే లాభాల బాటలో పయనిస్తోందని అన్నారు. “ఏళ్ల తరబడి కష్టపడి కంపెనీని కాపాడుకుంటూ వస్తున్నామని ఎలాంటి ముందస్తు సమాచారం లేదా సరైన కారణం లేకుండా బీడీ సెంటర్‌ను ‘దుద్దెడ’కు తరలించాలని యాజమాన్యం నిర్ణయించడం అత్యంత దారుణమన్నారు. గత 40 ఏళ్లుగా ఇక్కడే పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నా మనీ ఇప్పుడు హఠాత్తుగా కుటుంబాలను వదిలేసి దుద్దెడకు వచ్చి పనిచేయమనడం ఎంతవరకు సమంజసమన్నారు. యాజమాన్యం వెంటనే స్పందించి ఈ తరలింపు నిర్ణయాన్ని విరమించుకోలని బచ్చన్నపేటలోనే సెంటర్‌ను యథావిధిగా కొనసాగించాలని లేకపోతే ఈ రిలే నిరాహార దీక్షలను తీవ్రతరం చేసి, ‘ఆమరణ నిరాహార దీక్ష’గా మారుస్తాం!” అని అన్నారు. యాజమాన్యం తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. నిరసన కార్యక్రమంలో కార్మికులు ఉన్నారు

## తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమైనవి మోత్య తండా సర్పంచ్ భూక్య నరేష్



**పర్వతగిరి ఆగస్టు 4 (జనం సాక్షి)** మండల కేంద్రంలో ముత్య తండాలో జరిగిన కార్యక్రమంలో తల్లిపాలే పుట్టిన పిల్లలకు శ్రేష్టమైనవని పుట్టినప్పటినుంచి శిశువుకు తల్లిపాలను ఇవ్వడం ద్వారా పిల్లలు ఎదుగుదలలో ఎంతో ఉపయోగ ఉంటుందని మోత్య తండా సర్పంచ్ భూక్యా నరేష్ తెలిపారు. మంగళవారం అంగన్వాడి కేంద్రాలలో ఏర్పాటుచేసిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు .ఈ సందర్భంగా హాజరైన తల్లు లకు పలు సూచనలు చేశారు .వర్షాలు పడుతున్న నేపథ్యంలో పిల్లల రక్షణ పై జాగ్రత్తలు పాటించాలని వర్షంలో బయటికి వెళ్లకుండా ముఖ్యంగా తడవకుండా జాగ్రత్త పడాలని అంగన్వాడీ కార్యకర్తల సూచనలను సహాయాన్ని పొందాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవి, సిత్యాతండా, మొత్య తండా అంగన్వాడీ కేంద్రాల టీచర్లు స్వాతి,సునీత తదితరులు పాల్గొన్నారు.

## యోగాలో ప్రతిభ కనపరిచిన గురుకుల విద్యార్థినిలు



**పర్వతగిరి ఆగస్టు 4 (జనం సాక్షి)** పర్వతగిరి మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలకు చెందిన విద్యార్థులు ఇటీవల హనుమకొండ సుబేదారిలో నిర్వహించిన ఏఎస్ఆర్ స్కిల్ హబ్ యోగాసనా భారత్ యోగాలో పర్వతగిరి తెలంగాణ బాలికల పాఠశాల కళాశాల విద్యార్థులు ప్రతిభ కనిపరిచారు. అండర్ 14 లో ఆరుగురు బాలికలు, అండర్ 18లో ఇద్దరు బాలికలు పాల్గొన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎన్నికైన విద్యార్థినులను ప్రిన్సిపల్ జోష్నా మేడం వీపీలు మరియు ఇతర ఉపాధ్యాయ బృందము పీడీ్రాజులు అభినందనలు తెలియజేశారు.


## యువకుడి చికిత్సకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం

### అందజేసిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**మావల ఆగస్ట్ 05( జనం సాక్షి):** భీంపూర్ మండలం నిపాని గ్రామానికి చెందిన నారాయణ - గంగమ్మ దంపతుల చిన్న కుమారుడు రాకేష్ గత కొన్ని రోజులుగా 'అక్యూట్ ప్యాంక్రియాటైటిస్' అనే తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. వైద్య చికిత్స నిమిత్తం సదరు కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షిషా మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం ఆవరణలో రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయల) ఆర్థిక సహాయ చెక్కును నేరుగా బాధితుడి చికిత్స కొరకు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆపద సమయంలో లభించిన ఈ ఆర్థిక సాయం తమ కుటుంబానికి ఎంతో భరోసానిచ్చిందనీ, సమయానికి స్పందించి మానవత్వంతో అండగా నిలిచిన కలెక్టర్ కు నిపాని గ్రామ ప్రజలు, బాధితుడి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను సన్మానించిన శంకర్ గౌడ్



**తాండూర్, ఆగస్టు 04(జనం సాక్షి )** హైదరాబాదులోని గాంధీభవన్లో బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మోకు దెబ్బ రాష్ట్ర ఉపధ్యక్షులు శంకర్ గౌడ్ మర్యాద పూర్వకంగా టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ని కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ దామ స్వాతి రమేష్, మంచిర్యాల జిల్లా డిసీసీ వైస్ ప్రెసిడెంట్ బొమ్మెన హరీష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు,మాజీ ఎంపీపీ నర్సింగరావు ,మాజీ రాష్ట్ర ఆప్కో చైర్మన్ గడ్డం జగన్నాదం ,మాజీ జడ్పీటీసీ సంతోష్ , తాండూర్ మండల కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

- హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి
- జిల్లా కలెక్టరేట్ లో అధికారులతో ఇన్చార్జి కలెక్టర్ సమీక్ష



**హనుమకొండ ప్రతినిధి ఆగస్టు 4. (జనం సాక్షి) :** గౌరవెల్లి ప్రాజెక్ట్ పరిధిలోకి వస్తున్న భీమదేవరపల్లి, వేలేరు, ధర్మసాగర్ మండలాల్లోని గ్రామాలలో భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎన్. రవి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో గౌరవెల్లి ప్రాజెక్ట్ భూసేకరణ పురోగతిపై ఆర్డీవో, తహసీల్దార్లు, నీటిపారుదల అధికారులతో ఇన్చార్జి కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. భూసేకరణ ప్రక్రియ పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రవి మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్ట్ భూసేకరణ ప్రక్రియ లో సర్వేను అధికారులు త్వరితగతిన చేపట్టాలన్నారు. తహసీల్దార్లు, సర్వేయర్లు, నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయంతో భూసర్వే ను పూర్తి చేయాలన్నారు. వారం రోజుల్లో వేలేరు మండలంలోని రెండు గ్రామాలలో సబ్ డివిజన్ రికార్డు పూర్తి చేసి నివేదిక అందజేయాలన్నారు. ఇప్పటి వరకూ సర్వే పూర్తి చేసిన భూసేకరణకు సంబంధించి అవార్డు ఎంక్వయిరీ పది రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవోవెంకటేష్, సాగునీటిపారుదల శాఖ డీఈ చైతన్య, భూములు కొలతలు శాఖ ఏడీ నూర్ సింగ్, భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, భీమదేవరపల్లి, వేలేరు, ధర్మసాగర్ తహసీల్దార్లు రాజేష్, కోమి, భావ్ సింగ్, సర్వేయర్ కవిత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వీబీజీఆర్ఎంజీ ఉద్యోగుల పెన్‌డౌన్ -- షట్‌డౌన్ నిరసన




**బచ్చన్నపేట ఆగస్టు 4 ( జనం సాక్షి):** రాష్ట్రవ్యాప్తంగా వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్--గ్రామీణ్ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు బచ్చన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట వీబీజీఆర్ఎంజీ ఉద్యోగులు పెన్‌డౌన్--షట్‌డౌన్ నిర్వహించి నిరసన తెలిపారు. విధులను బహిష్కరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వేతనాలు, భత్యాలు, సేవా నిబంధనలకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లపై సానుకూలంగా స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏపీవో కృష్ణ, సాంకేతిక సహాయకులు (టీఏలు) భానుచందర్, ఐలయ్య, బాబు, కంప్యూటర్ ఆపరేటర్లు బాబు, ప్రవళిక, అటెండర్ వనజ పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వీబీజీఆర్ఎంజీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఆర్‌డీఓకు వినతిపత్రం అందజేసిన తాడిచర్ల సర్పంచ్ బండి స్వామి



**మల్హర్, ఆగస్టు 04(జనంసాక్షి)** మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో టిజీజెన్కో ఓపెన్ కాస్ట్-1గనికి డేంజర్ జోన్ పరిధిలో ఉన్న గృహాలు కోల్పోతున్న స్థానిక కుటుంబాలకు సమగ్ర విచారణ ద్వారా పూర్తిస్థాయి న్యాయం, పునరావాసం కల్పించాలని తాడిచర్ల సర్పంచ్ బండి స్వామి కాటారం ఆర్‌డీఓ కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బండి స్వామి మాట్లాడుతూ ఓసిపి బ్లాక్ 01 గని తవ్వకాల పరిధిలో తరతరాలుగా నివసిస్తున్న అనేక కుటుంబాలు నేడు ఇళ్లను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సాంకేతిక, సామాజిక సమస్యల వల్ల అర్హులైన స్థానికులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, అధికారులు ప్రత్యేక విచారణ జరిపి నిర్వాసితులందరికీ న్యాయం చేయాలని కోరారు. గ్రామ పంచాయతీ రికార్డుల్లో నమోదు లేని ఇళ్లకు, వంశపారంపర్యంగా నివసిస్తున్న కుటుంబాలకు ఎలాంటి ఆస్తి నష్టం కలగకుండా పూర్తి పరిహారం అందించాలన్నారు. స్థానికంగా ఉండే ఒంటరి మహిళలు, వితంతువులకు మానవీయ కోణంలో ప్రాధాన్యతనివ్వాలని, బతుకుదెరువు కోసం తాత్కాలికంగా వలస వెళ్లిన వారిని కూడా స్థానికులుగానే పరిగణించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పోలీస్ స్టేషన్‌కి బారికేడ్ల అందజేత



**బచ్చన్నపేట ఆగస్టు 4 ( జనం సాక్షి):** రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా వాస్విక్ ఫౌండేషన్ నిత్యం కృషి చేస్తుందని వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ బచ్చన్నపేట ఎస్ఐ శ్రీకాంత్ కోరిక మేరకు జనగామ నుండి సిద్దిపేట వైపు వెళ్లే ప్రధాన రహదారిపై వాహనాల వేగాన్ని నియంత్రించడానికి, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడానికి బారికేడ్లు అవసరమని ఎస్ఐ కోరగా దీనికి తక్షణమే స్పందించిన వాస్విక్ ఫౌండేషన్ నిర్వాహకులు, తమ సొంత ఖర్చులతో బారికేడ్లను సిద్ధం చేయించి పోలీసు శాఖకు అప్పగించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతతో స్పందించి రోడ్డు భద్రతకు సహకరించిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, శశిధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, గొట్టె చంద్రమౌళి పోలీస్ సిబ్బంది రాకేష్ , తిరుపతి రెడ్డి మరియు ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సైకిల్ యాత్రలో తనతో పాల్గొన్న మిత్రుడికి బాసటగా నిలిచిన (స్టాప్ డౌరీ -సేవా సొసైటీ ) అధ్యక్షులు కుమ్మజెల్ల రాంబాబు



**పర్వతగిరి, ఆగస్టు 4 :(జనం సాక్షి)** వరకట్న నిర్మూలన కొరకు 2015లో తెలంగాణ వ్యాప్తంగా సైకిల్ యాత్ర చేపట్టి, ఇందిరా పార్క్ వద్ద నిరాహార దీక్షలో పాల్గొన్న, స్డస్ (స్టాప్ డౌరీ - సేవ్ సొసైటి) వరకట్న నిర్మూలన సమితి అధ్యక్షులు కుమ్మజెల్ల రాంబాబు తనతో కలిసి ఉద్యమంలో పాల్గొన్న మిత్రుడికి అండగా నిలిచారు. జమాల్‌పురం గ్రామానికి చెందిన ల్యాదెల్ల ప్రశాంత్ తండ్రి ఆకస్మికంగా మరణించిన విషయం తెలిసిన వెంటనే రాంబాబు గారు ప్రశాంత్ ఇంటికి వెళ్ళి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, సహాయంగా, రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జమాల్‌పురం సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్, మాజీ సర్పంచ్ జిల్ల రాములు, రాపాక భాస్కర్, ఆకుల రవీందర్, కారింగుల అనిల్, జిల్ల రాజబాబు, గోదారి రంజిత్ తదితరులు పాల్గొన్నారు. ఉద్యమంలో కలిసి నడిచిన మిత్రుడికి కష్టకాలంలో అండగా, మంచితనానికి, స్నేహానికి ఆదర్శంగా నిలిచిన కుమ్మజెల్ల రాంబాబు గారిని జమాల్ పురం గ్రామస్తులు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు.

## నేటి మండల సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయండి

### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్



**టేకుమట్ల ఆగస్టు 04 జనంసాక్షి** టేకుమట్ల మండల కేంద్రంలోని ఎమ్మార్వో బిల్డింగ్‌లో బుధవారం రోజున మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ తెలిపారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరవుతారని ఆయన తెలియజేశారు మండలంలోని సర్పంచులు కార్యదర్శులు మండలంలో ఉన్న వివిధ హోదాలో ఉన్న అధికారులు అందరూ సరి అయిన సమయంలో హాజరై మండల సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు మండలంలోని మాజీ జెడ్పిటిసిలు ఎంపీటీసీలు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలియజేశారు.

## అస్తవ్యస్తంగా ఎన్ హెచ్ 163 రహదారి డ్రైనేజీ వ్యవస్థ

- వర్షం లేకపోయినా రహదారిపై నుంచి ప్రవహిస్తున్న మురుగునీరు.
- వెంటనే చర్యలు చేపట్టాలంటున్న పసర నాగారం బాధిత ప్రజలు.



**గోవిందరావుపేట ఆగస్ట్04. (జనం సాక్షి )** మండలంలోని పసరా గ్రామంలో జాతీయ రహదారి 163 డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. ఏ కొద్దిపాటి వర్షం కురిసిన డ్రైనేజీలోకి వరద నీరు పోకుండా డ్రైనేజ్ నిర్మాణం కావడంతో వాహనదారులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ఎస్ ఎస్ గార్డెన్స్ ఎదురుగా మురుగునీరు వ్యవస్థ జామై సగం రోడ్డును ఆక్రమించింది. దీంతో వచ్చిపోయే వాహనాలు ప్రధానంగా ఇసుక లారీలు మురుగునీటిని చిమ్ముకుంటూ వెళుతుండడంతో ద్విచక్ర వాహనదారులు పాదచారులు ఆ ప్రాంతంలో బురద మీద పడుతుందన్న భయంతో బిక్కు బిక్కుమంటున్నారు. పలుమార్లు అధికారులకు దృష్టికి తీసుకుపోయిన ఫలితం లేకపోయిందని పంచాయతీ దృష్టికి తీసుకు వెళితే ఇది జాతీయ రహదారి వారు చేయవలసిన పని మేము కాదని అంటున్నారని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు. అంతేకాక మురుగు నీరు నిలువ ఉండడం వల్ల ఆ ప్రాంతంలో దుర్వాసన వస్తుదని దోమలు వ్యాపించి రోగాల బారిన పడుతున్నామని స్థానికంగా నివాసముంటున్న ప్రజలు. ఆ ప్రాంతంలో వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులు భయాందోళనకు గురవుతున్నారు. మురుగునీరు ప్రాంతంలో వెల్డింగ్ పనులు నిర్వహి స్తున్న షాపు వాళ్లు మీరు ఈ విధంగా నిలువ ఉండడం వల్ల మురుగు కంపు వాసనను భరిస్తూ విధులు నిర్వహిస్తూ జ్వరాల బారిన పడుతున్నామని అంటున్నారు. ఈ మధ్యకాలంలో డ్రైనేజీ కాలువపై టైల్స్ వేస్తున్న సమయంలో కూడా సంబంధిత కాంట్రాక్టర్ దృష్టికి మురుగు నీరు నిలువ గురించి వివరించిన ఫలితం లేకపోయిందని బాధితులు అంటున్నారు. అధికారులు వెంటనే స్పందించి మురుగు నీరు నిలువ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించి స్థానిక ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని, చిరు వ్యాపారుల వ్యాపారం సజావుగా నడిచేందుకు తోడ్పాటు అందించాలని కోరుతున్నారు. దృష్టికి వచ్చిన వెంటనే అధికారులు సమస్య పరిష్కారానికి కృషి చేసి విధి నిర్వహణను చాటుకోవాలని ఆ ప్రాంత నివాసితులు కోరుతున్నారు. మురుగునీరుతో కంపు కొడుతోంది. పన్నాల సోమిరెడ్డి చిరు వ్యాపారి. మురుగునీరు కంపు కొడుతున్న కూడా తప్పని పరిస్థితుల్లో జీవన భృతి కోసం అక్కడే ఉంటూ షాపు నిర్వహించుకుంటున్నాను. పగలు రాత్రి తేడా లేకుండా దోమలు కుడతున్నాయి. మలేరియా డెంగు జ్వరాల బారిన పడతావేమో నన్ను భయం వెంటాడుతుంది. మీడియా ద్వారా నైనా అధికారులు గుత్తేదారు స్పందించి సమస్యను పరిష్కరిస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాను.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**పర్వతగిరి ఆగస్టు 4 జనం సాక్షి** పర్వతగిరి మండలం గుగులోత్ తండా మూడెత్తుల తండా గ్రామాలలో అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు స్థానిక సర్పంచులు లక్పతి, గమ్మి వీరన్న కలిసి పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇస్లావత్ సావిత్రి.తధనంతరం మూడెత్తుల తండా గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ తో కలిసి పసిపిల్లలకు బాలామృతం పౌష్టిక ఆహారం పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముడు దేవరాజ్, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు,మహిళలు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలి

### అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



**ఖానాపూర్ ఆగస్టు 04 (జనం సాక్షి)** ప్రతి ఒక్కరు విధిగా తమ పరిసరాలలో మొక్కలు నాటి వాటిని సౌరక్షించాలని లోకల్ బాడీ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక, వైస్ చైర్మన్ మహమ్మద్ షోయబ్ హుస్సేన్, కౌన్సిలర్లు బొప్పారపు సత్యవతి, తొడసం ఇందిరా, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తదితరులు ఉన్నారు.

## వైద్య సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలి

- గూడూరు, కోమట్లగూడెం, కొత్తగూడ, తీగలవేణి, గంగారం పీహెచ్‌సీల్లో 24 గంటల వైద్య సేవలు.
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్.




**మహబూబాబాద్, ఆగస్టు 4 (జనం సాక్షి):** జిల్లాలోని వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ హెచ్చరించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి మండల ప్రాథమిక వైద్యాధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా,, రవి రాథోడ్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలైన గూడూరు, కోమట్లగూడెం, కొత్తగూడ, తీగలవేణి, గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటల పాటు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు అవసరమైన మందులు, ముఖ్యంగా విషజ్వరాలు, అతిసారం, పాము కాటు, తేలు కాటు చికిత్సకు అవసరమైన ఔషధాలు అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. అదేవిధంగా డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాల చికిత్స కోసం ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. శిశువు జన్మించిన వెంటనే ముర్రిపాలు పట్టించడం ద్వారా వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. జ్వరాల నియంత్రణలో భాగంగా ఇంటింటి సర్వేలు నిర్వహిస్తూ డ్రై డే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, గ్రామపంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకుని పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలకు అవగాహన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ శివకుమార్, డిప్యూటీ డెమో రాజ్‌కుమార్, స్వామి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సురక్షా కా తిరంగా'తో సైబర్ మోసాలపై అవగాహన



**నిర్మల్ బ్యూరో ,ఆగస్టు4: (జనంసాక్షి)** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని "సురక్షా కా తిరంగా -- స్టే అలర్ట్, స్టే అవేర్, స్టే సైబర్ సేఫ్" సందేశంతో నిర్వహిస్తున్న ప్రత్యేక సైబర్ జాగృతి దివస్ పోస్టర్లను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల విడుదల చేశారు. సైబర్ నేరగాళు నకిలీ ట్రేడింగ్, పెట్టుబడి యాప్‌లు, ప్రముఖుల పేర్లతో వచ్చే ప్రకటనల ద్వారా ప్రజలను మోసం చేస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెట్టుబడులు పెట్టే ముందు సంబంధిత సంస్థల విశ్వసనీయతను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని, మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేయాలని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్పీ సాయి కిరణ్, డీఎస్పీ శ్రీనివాస్, సీఐ సమ్మయ్య, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సస్పెన్షన్

## ఇందనపల్లి ఇన్‌చార్జి రేంజ్ ఆఫీసర్‌పై చర్యలు





**జన్నారం ఆగస్టు 3 (జనం సాక్షి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలోని ఇందనపల్లి ఫారెస్ట్ రేంజ్ ఇన్‌చార్జి రేంజ్ ఆఫీసర్ గోదారి లక్ష్మీనారాయణను సస్పెండ్ చేస్తూ కాళేశ్వరం జోన్ సీసీఎఫ్ ప్రభాకర్ మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివాసీ యువకులను అకారణంగా కొట్టిన ఘటనకు సంబంధించి ప్రాథమిక విచారణ అనంతరం ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. సస్పెన్షన్ ఉత్తర్వుల ప్రతిని నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ విలేకరులకు చూపించారు. అధికారిక విచారణ కొనసాగుతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

# కుబీర్ వ్యాపార సంస్థల్లో సీసీ కెమెరాలు తప్పనిసరి ఎస్సై ఆదేశం



**కుబీర్, ఆగస్టు 4, (జనంసాక్షి):** తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ చట్టం-2013 ప్రకారం కుబీర్ మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని అన్ని వ్యాపార సంస్థలు, దేవాలయాల్లో తప్పనిసరిగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కుబీర్ ఎస్సై కృష్ణారెడ్డి ఆదేశించారు. ఈ మేరకు ఎస్సై ఆదేశాల ప్రకారం పోలీస్ సిబ్బంది నారాయణ్, సాయిచంద్ర హరి మంగళవారం స్థానిక వ్యాపారస్తులకు క్షేత్రస్థాయిలో నోటీసులను అందజేశారు. వ్యాపార సంస్థల ప్రధాన ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు, పార్కింగ్ ప్రదేశాలు పూర్తిగా కవర్ అయ్యేలా తగిన సంఖ్యలో సీసీ కెమెరాలను అమర్చాలని పోలీస్ సిబ్బంది వ్యాపారస్తులకు సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరిస్తూ వెంటనే కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు.

# గుడిహత్నూర్‌లో కాంగ్రెస్‌లో భారీ చేరికలు

## డీసీసీ అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్ సమక్షంలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక




**గుడిహత్నూర్, ఆగస్టు 4:(జనం సాక్షి)** గుడిహత్నూర్ మండలం తోషం గ్రామానికి చెందిన పలువురు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కేంద్రంలోని శివాలయం కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్, మాజీ ఎంపీ సోయం బాపురావు, బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ సమక్షంలో వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన యువతను అభినందించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, పార్టీ లక్ష్యాల సాధన కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



**తాండూర్, ఆగస్టు 04(జనం సాక్షి)** పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్, సాదాబైనామా, భూ భారతి దరఖాస్తులు, రీ-సర్వే పనులు తదితర కార్యక్రమాలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం తాండూర్ మండలంలోని కార్తికేయ ఇండస్ట్రీస్ రైస్‌మిల్లును రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌తో కలిసి పరిశీలించి సీఎంఆర్ బకాయిల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ సీఎంఆర్‌ను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే పూర్తి చేయాలని మిల్లర్ లను ఆదేశించారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ (ఎస్ఎల్ఆర్) ఎ.డి.తో కలిసి తాండూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పెండింగ్ సాదా బైనామా, భూ భారతి దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. సాదా బైనామా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను రికార్డులను అనుసరించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. రాంపూర్ గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే పనుల పురోగతిని తెలుసుకుని, త్వరగా రాంపూర్ రీ-సర్వే ప్రక్రియను పూర్తిచేసి మరో 5 గ్రామాలలో అదనంగా రీ-సర్వే పనులను వెంటనే ప్రారంభించాలని సూచించారు. కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న వివిధ ధ్రువపత్రాల దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి త్వరితగతిన జారీ చేయాలని, అన్ని పెండింగ్ పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల భద్రత, నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం

## జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య



**లక్షెట్టిపేట ఆగస్టు 4, 2026: జనంసాక్షి** ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు సురక్షితమైన వాతావరణంతో పాటు నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్, మండల విద్యాధికారి, మున్సిపల్ చైర్‌పర్సన్, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాళ్లతో కలిసి పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నీట మునిగిన ముల్కలగూడ ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పాఠశాల ప్రాంగణంలో నిల్వ ఉన్న వర్షపు నీటిని పరిశీలించి, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని సమీప ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను తాత్కాలికంగా తరలించిన చర్యను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు ఎలాంటి అంతరాయం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులను తరలించిన సమీప ప్రభుత్వ పాఠశాలను సందర్శించి తరగతి గదులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ప్రతికూల పరిస్థితులలోనూ విద్యా బోధన నిరంతరాయంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులలో ఎలాంటి ఆందోళన లేకుండా సానుకూల వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన అన్ని సౌకర్యాలను వెంటనే అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి తరగతి గదులు, గ్రంథాలయం, త్రాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యా సదుపాయాలపై అధ్యాపకులతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, గ్రంథాలయ వినియోగం, క్రమబద్ధమైన బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మెరుగైన విద్యా ప్రమాణాలు నెలకొనేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలో పర్యటించిన ప్రభుత్వ పథకాల అమలును పరిశీలించారు. మండల తహసీల్దార్‌తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి నిర్మాణాల పురోగతి, ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం, ఎదురవుతున్న సమస్యలపై లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామంలోని పల్లె దవాఖానను సందర్శించి ఓ.పి. నమోదు, ఔషధ నిల్వ రిజిస్టర్లు, తల్లి-శిశు ఆరోగ్య సేవల రికార్డులు, టీకాల నమోదు వివరాలను పరిశీలించారు. దవాఖానలో మందుల లభ్యత, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, పారిశుద్ధ్య నిర్వహణపై వైద్యాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యానికి తావులేకుండా విధులు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌ను సందర్శించి తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, వంటశాల, భోజనశాల, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా పరిశుభ్రమైన, నాణ్యమైన భోజనం ప్రతిరోజూ అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# వర్షాలకు కూలిన ఇల్లు...ఆదుకోవా ప్రభుత్వమా అని కన్నీటి విన్నపం



**కెరమెరి, ఆగస్టు4(జనంసాక్షి)** తల్లి తండ్రి లేని అనాథ. పైగా నడవలేని వికలాంగుడు. అండగా నిలిచే దిక్కు లేక తనకున్న చిన్న ఇంట్లోనే జీవనం సాగిస్తున్నాడు. కానీ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆ గూడు కూడా కుప్పకూలిపోయింది. ఇప్పుడు తలదాచుకునే చోటు లేక అల్లాడుతున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. కెరమెరి మండలం తుమ్మగూడ గ్రామానికి చెందిన ధారావత్ తిరుపతి నడవలేని స్థితిలో ఉన్న వికలాంగుడు. కొన్నేళ్ల క్రితం తల్లిదండ్రులు మృతి చెందగా అనాథగా మిగిలిన అతడికి ఆసరా అంటూ ఎవరూ లేరు. ఉన్న ఒకే ఒక పెంకుటిల్లు కూడా వర్షాలకు పూర్తిగా నేలకూలింది. ప్రస్తుతం బంధువుల ఇంట్లో జీవనం గడుపుతున్నాడు. “అయ్యా నాకు ఎవరూ లేరు. నేను నడవలేను. వర్షానికి ఇల్లు కూలిపోయింది. దయచేసి నన్ను ఆదుకోండి” అంటూ చేతులు జోడించి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు. తనకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని, అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తనకు ఒక ఇల్లు మంజూరు చేయాలని ఆయన కోరుతున్నాడు. ఈ దీన స్థితిని చూసిన స్థానికులు కూడా స్పందించి, సంబంధిత అధికారులు వెంటనే సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వికలాంగులకు, అనాథలకు ప్రభుత్వ పథకాలు అందుబాటులో ఉన్నా, అర్హులకు సకాలంలో అందితేనే వాటికి సార్థకత. ఈ యువకుడి కన్నీటి విన్నపానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి చేయూతనిస్తుందని ఆశిద్దాం.

# ఎరువుల విక్రయంలో కొత్త నిబంధనలు

### డీలర్లు, ఏఈఓలకు మండల వ్యవసాయ అధికారి సూచనలు



**కెరమెరి, ఆగస్టు4 (జనంసాక్షి)** కేరమేరీ మండలంలోని కేస్లాగూడ రైతు వేదికలో మంగళవారం నాడు మండల వ్యవసాయ అధికారి యుగేందర్ ఫెర్టిలైజర్ షాప్ డీలర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులతో సెంట్రల్ ఫర్టిలైజర్ ఆప్ గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఎరువుల విక్రయంలో పారదర్శకత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సెంట్రల్ ఫర్టిలైజర్ ఆప్ విధానాన్ని ఆగస్టు 6వ తేదీ నుండి కఠినంగా అమలు చేయాలని ఫర్టిలైజర్ షాప్ డీలర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులకు సూచించారు. ఆయన మాట్లాడుతూ, ఇకపై యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ తదితర ఎరువుల విక్రయం ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదైన ఫార్మర్ ఐడి ఆధారంగానే జరగాలని స్పష్టం చేశారు. ఎరువులు కొనుగోలు చేసే ప్రతి రైతు నుండి ఫార్మర్ ఐడి తప్పనిసరిగా తీసుకోవాలని డీలర్లను ఆదేశించారు. ఫార్మర్ ఐడి లేని రైతులకు ఎరువులు ఇవ్వరాదని, అలాంటి రైతులను వెంటనే ఏఈఓ లేదా మీసేవా, సిఎస్సి కేంద్రాల్లో ఫార్మర్ రిజిస్ట్రీ చేయించాలని సూచించారు. అలాగే ప్రతి ఏఈఓ తమ పరిధిలోని గ్రామాల్లో రైతులకు ఈ కొత్త విధానంపై అవగాహన కల్పించాలని, రిజిస్ట్రేషన్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి కూడా ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి కాబట్టి రైతులందరూ ఆగస్టు 6లోపు నమోదు పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు.

# టిఆర్ఎస్ ద్వారానే సామాజిక న్యాయం

- తెలంగాణ రక్షణ సేన నియోజకవర్గ ఇన్చార్జ్ చిలుక ప్రవీణ్
- టిఆర్ఎస్ సంకల్ప సభ పోస్టర్ ఆవిష్కరించిన చిలుక ప్రవీణ్



**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 04 ( జనం సాక్షి ) :** తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయకత్వంలో టిఆర్ఎస్ ద్వారానే బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని తెలంగాణ రక్షణ సేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చిలుక ప్రవీణ్ అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని బస్టాండ్ ముందు సామాజిక న్యాయతెలంగాణ సంకల్ప సభ వాల్ పోస్టర్ ను నియోజకవర్గ ఇన్చార్జ్ చిలక ప్రవీణ్ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఆవిష్క రించారు. ఈ సందర్భంగా చిలుక ప్రవీణ్ మాట్లాడుతూ చట్ట సభల్లో, ఉద్యోగరంగంలో, కార్మిక అన్ని రంగాల్లో 50 శాతం రిజర్వేషన్ సాధించేందుకు ఈ సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. బీసీలకు జరిగిన అన్యాయాన్ని తెలంగా ణ రక్షణ సేన ఆధ్వర్యంలో పోరాటం చేయడం కోసం ఈ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు ఉన్న వివిధ పార్టీలలో బూర్జువ వాదంతో బీసీలకు, ఎస్సీలకు గిరిజనులకు, ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగడం లేదని అన్నారు. బీసీలకు జరిగిన అన్యా యాన్ని తెలంగాణ రక్షణ సేన పార్టీ కాపాడుతుం దని 22 నియోజక వర్గాల్లో ఇన్చార్జిలను ప్రకటించ డం జరిగిందని అన్నారు. సామాజిక న్యాయం సాధించేందుకు టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 6న హైదరాబాదు లోని సరూర్ నగర్ స్టేడియంలో జరుగు సంకల్ప సభకు కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరవుతారని, ఈ సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభకు స్టేషన్ గన్ పూర్ నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలుక ప్రశాంత్, చిలుక ప్రశాంత్ చిలుక కిషోర్, బొడ్డు భరత్, బొడ్డు వినోద్,మాచర్ల కుమార్, వరదా చారి,గాదె ప్రణయ్,ఇ సుధాకర్, ఇప్రం రవీందర్, శశి,నరేష్,తుండి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో అకాడమిక్ విలువలు పెంచాలి జిసిడిఓ గాయత్రి



**గంగారం ఆగస్టు 4 (జనం సాక్షి)** విద్యార్థులు అకాడమిక్ విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని పాఠ్యాంశాలోని విషయాలను దైనందిన జీవితంలో వినియోగించాలని జిఈసిఓ యార్లగడ్డపూడి గాయత్రి అన్నారు. జిల్లాలోని కేజీబీవీ గంగారం పాఠశాలను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పాఠశాలలో వార్షిక ప్రణాళికలు, పీరియడ్, ప్రణాళికలు బేస్ లైన్ టెస్ట్ లు, ఫార్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు సమయానికి విద్యార్థులకు పూర్తిచేసి రికార్డు నిర్వహిస్తూ, తిరిగి విద్యార్థులకు తెలియజేసి వారు ఏ అంశాలలో వెనుకబడి ఉన్నారో వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పాఠశాలలోని ఆరవ తరగతి విద్యార్థులకు చెలిమి కార్యక్రమ అమలు ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా మరియు ఇతర కార్యక్రమాలను రోజువారీగా అప్డేట్ చేస్తూ ఉండాలని ఐఎఫ్ బి ప్యానల్స్ ను వినియోగిస్తూ ఎఫెక్టివ్ విద్యను విద్యార్థులకు బోధించాలని ఆమె సూచించారు. ఎంఈఓ విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు పలు సబ్జెక్టులలో మంచి ఫలితాలను అందిస్తున్నారని ఇంకా ఐఎఫ్ బి ప్యానల్ ని ఉపయోగించి ప్రత్యక్ష పద్ధతిలో విద్యార్థులకు విషయాలను వివరించాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు అందించారు. వర్షాకాలంలో హాస్టల్ వాతావరణం పరిశుభ్రంగా ఉండాలని వేడి వేడి ఆహార పదార్థాలను మాత్రమే విద్యార్థులకు అందించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో పాఠశాల ఎస్ఓ సుజాత, సిఆర్టిలు, పిజిసిఆర్టిలు పాల్గొన్నారు.

# జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**పాలకుర్తి, ఆగస్టు 04 (జనంసాక్షి)** వ్యవసాయ రంగానికి ఏడు డిమాండ్ల సాధన కోసం స్వామినాథన్ కమిటి సిఫారస్ ను వెంటనే అమలు చేయాలని. ఈ నెల 10న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని నిర్వహించిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరుగగా. సీఐటీయు జిల్లా కార్యదర్శి రాపర్తి రాజుతో కలిసి రమేష్ హాజరై మాట్లాడారు. జైలు భరో, రైలు రోకో, రోడ్డు రోకో లాంటి కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. అదే విధంగా రేషన్ దుకాణాల్లో 16 రకాల నిత్యవసర సరుకులు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమ సత్యం, ఏదునూరి మదార్, చిట్యాల సోమన్న, మాచెర్ల సారయ్య, నాగయ్య, బెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు న్యాయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

### మత్స్య సొసైటీ జిల్లా అధ్యక్షుడు నీల రాజు



**స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 04 ( జనం సాక్షి ) :** తెలంగాణలో ఉన్నటువంటి మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీకి నిధులు మంజూరు చేసి మత్స్యకారులకు న్యాయం చేస్తున్నారని మత్స్య సొసైటీ జిల్లా అధ్యక్షుడు నీల రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 202-27 ఏడాదికి గాను ఉచిత చేపపిల్లల పంపిణీకి 116 కోట్లు నిధులు మంజూరు చేయటం ద్వారా తెలంగాణ లోని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం తాను మత్స్యకారుల అనుకూల ప్రభుత్వమని నిరూపించుకున్నదని అన్నారు. ఈ విషయంలో విశేషమైన కృషి చేసిన సీఎం, డిప్యూటీ సీఎంలకు ధన్యవాదములు తెలిపారు. మంత్రి శ్రీహరి కృషితో నిధులు మంజూరు కావడం తో మత్స్యకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో రాష్ట్రంలో ఉన్న లక్షలమందికిపైగా మత్స్యకారులకు ఊరట లభిం చిందని, ఈ విషయంలో తమవంతు పాత్ర పోషిం చిన రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికికృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మత్స్యకారులు నగేష్, ఈర్ల రాజు, ఉపేందర్, పుప్పాల రవి, శాగ రవి, తంగెళ్లపల్లి రాజయ్య, ముంబై శీను, ఎస్ కే ఎస్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ఈస్ట్, ఆగస్టు 04 (జనం సాక్షి)** నూతనంగా నిర్మాణంలో ఉన్న వరంగల్ జిల్లా కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, వివిధ విభాగాల పనుల స్థితిగతులను పరిశీలించిన కలెక్టర్, ఇంకా మిగిలి ఉన్న పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీర్లు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. భవన నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, కూడా సిపిఓ అజిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎన్ జే క్యాన్సర్ ఆస్పత్రి హైదరాబాద్ ఆధ్వర్యంలో క్యాన్సర్ నిర్ధారణ వైద్య పరీక్షలు

- **సువర్ణ వనమాల జ్ఞాపకార్థంగా ఉచితకంటి అద్దాల పంపంణి చేసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు శ్రీనుబాబు**



మహదేవపూర్ ఆగస్టు 4 (జనంసాక్షి) తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో మారుమూల ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించడం కోసం మహదేవపూర్ ప్రభుత్వ సామాజిక వైద్యశాలలో ఎం ఎన్ జే హైదరాబాద్ క్యాన్సర్ ఆసుపత్రి వైద్య సిబ్బందిచే క్యాంపు నిర్వహించారు. వైద్యశాలలో ఏర్పాటుచేసిన క్యాన్సర్ ఉచిత ఈ క్యాంపు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు మేనత్త సువర్ణ వనమాల జ్ఞాపకార్థముగా మహదేవపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచిత క్యాన్సర్ వైద్య క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. మంగళవారం రోజు దుద్దిల్ల శ్రీనుబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు,కంటి నిర్ధారణ పరీక్షలు నిర్వహించినారికి కంటి అద్దాలను అందజేశారు. అనంతరం శ్రీను బాబు మాట్లాడుతూ. ముఖ్యంగా ఎంఎన్ జే క్యాన్సర్ హైదరాబాద్ ఆస్పత్రి సహకారముతో మారుమూల గ్రామాల పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. అనంతరం ఎంఎన్ జే ఆసుపత్రి వైద్య సిబ్బందికి మహదేవపూర్ సామాజిక వైద్యశాల డాక్టర్ విద్యావతి తోపాటు వైద్యుల సిబ్బంది కి అవార్డు అందజేశారు. అనంతరం హైదరాబాద్ ఆసుపత్రికి క్యాన్సర్ స్క్రీనింగ్ కంటి పరీక్షలకు వెళ్లి వారి క్యాంప్ బస్సును. టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు. జిల్లా గ్రంథాలయ చైర్మన్. స్థానిక సర్పంచ్ హసీనా భాను. అక్బర్ ఖాన్. సింగల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి. ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ మధుసూదన్.మహేందర్ యాదవ్. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు. మండల పార్టీ అధ్యక్షులు.మాజీ ఎంపీటీసీలు. కాంగ్రెస్ పార్టీయూత్ నాయకులు. కార్యకర్తలు ఎస్సీ సెల్ నాయకులు. మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

**పరకాల, ఆగస్టు 4, (జనం సాక్షి):** పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. 6 తేదీన జరిగే హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించే హలో విద్యార్థి చలో హైదరాబాద్ మహా ధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్ జిల్లా కమిటీ సభ్యుడు సన్నీ ఎస్ఎఫ్ఐ నాయకులు అజయ్ విజయ్ అరుణ్ కుమార్ సందీప్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువు ఆరోగ్యానికి శ్రీరామరక్ష



**దేవరుప్పుల, ఆగస్టు 4 (జనం సాక్షి):** శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లి ఇచ్చే ముర్రుపాలే తొలి రక్షణ కవచమని ఐసీడీఎస్ సూపర్వైజర్ బి. సావిత్రి అన్నారు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా దేవరుప్పుల మండలం మొండిచింత అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం ఆరు నెలలు నిండిన చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అన్నప్రాశన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బి. సావిత్రి మాట్లాడుతూ, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించడం అత్యంత అవసరమని, అవి శిశువుకు రోగనిరోధక శక్తిని పెంపొందించి ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సాలమ్మ, కల్పన, రేణుక తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం

- **ఇంటర్ విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ .. హర్షం వ్యక్తం చేసిన టీజీజేఎల్ఏ జిల్లా అధ్యక్షులు చట్ల ప్రవీణ్ కుమార్**

**గుడిహత్నూర్ ఆగస్టు 4 (జనం సాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థుల సంక్షేమానికి చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు రాష్ట్ర విద్యారంగానికి కొత్త ఊపునిస్తున్నాయని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ (టీజీజేఎల్ఏ-475) ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు చట్ల ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇప్పటికే ఉచిత ప్రవేశాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తున్న ప్రభుత్వం, ఈ విద్యా సంవత్సరం నుంచి ఉచిత నోట్‌బుక్స్ కూడా సరఫరా చేయడం విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా మారిందన్నారు. అదేవిధంగా విద్యార్థులందరికీ ఉచిత యూనిఫాంలు అందించడం ప్రభుత్వం విద్య పట్ల చూపుతున్న చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యార్థి సంక్షేమ కార్యక్రమాల ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గత ఏడాదితో పోలిస్తే సుమారు 15 శాతం మేర అదనపు ప్రవేశాలు నమోదయ్యాయని, ఇంకా ప్రవేశ ప్రక్రియ కొనసాగుతుండటం ప్రభుత్వ విద్యపై తల్లిదండ్రులకు విశ్వాసం పెరిగినందుకు నిదర్శనమని తెలిపారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పైలట్ ప్రాజెక్టు కింద ఇప్పటికే కొన్ని కళాశాలల్లో రుచికరమైన పౌష్టికాహారాన్ని మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారం కూడా అందిస్తున్నారని గుర్తుచేశారు. ఈ పథకాన్ని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు విస్తరించాలని ప్రభుత్వం భావించడం స్వాగతించదగ్గ పరిణామమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బడుగు, బలహీన, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో చదువుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇలాంటి సంక్షేమ కార్యక్రమాల అమలు వారి విద్యాభ్యాసానికి బలమైన తోడ్పాటునందిస్తుందని తెలిపారు. విద్యార్థులపై ఆర్థిక భారం తగ్గడంతో పాటు వారి విద్యా ప్రమాణాలు, హాజరు శాతం, విద్యాపట్ల ఆసక్తి మరింత పెరిగి, భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణించే అవకాశాలు మెరుగుపడతాయని శ్రీ చట్ల ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలు ఆదర్శప్రాయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి విద్యార్థి సంక్షేమ చర్యలను మరింత విస్తరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చొక్కాల రాజేందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, తాళ్ల నరసయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కొండ గోవర్ధన్, ట్రెజరర్ గుండ్రెడ్డి రాజేశ్వర్ పాల్గొన్నారు.

# మీ చౌకబారు రాజకీయాలు ఇక చెల్లవు

- **కాజీపేటను రైల్వే డివిజన్ గా ప్రకటించే లా ఒప్పించండి**
- **సయ్యద్ రజాలి 63 డివిజన్ మాజీ కార్పొరేటర్**




**కాజీపేట ఆగస్టు 4.(జనం సాక్షి) :** కాజీపేట ఫాతిమా బ్రిడ్జి చరిత్ర చూస్తే ఆనాడు 1970లో ప్రజల అవసరాల కోసం 60 ఫీట్ల వంతెన నిర్మించిన ఘనత కాంగ్రెస్ ది నేడు రూ.78 కోట్ల నిధులు తెచ్చి ఆ వంతెనను ఆధునీకరించి ప్రజల చిరకాల స్వప్నాన్ని నిజం చేస్తున్న ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదే. పార్టీ దేనని 63వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సయ్యద్ రజాలి అన్నారు మంగళవారం రోజున ప్రెస్ క్లబ్ సమావేశంలో మాట్లాడుతూ...కేటీఆర్ గో బ్యాక్ అని నాటి బి.ఆర్.ఎస్ ప్రభుత్వ మెడలు వంచి, 48 మంది కాంగ్రెస్ నాయకులు కేసులు సైతం లెక్కచేయకుండా పోరాడి సాధించుకున్న నిధులు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పనులను శరవేగంగా పూర్తి చేయిస్తుంటే, ఆ ఇమేజీ ఎక్కడ కాంగ్రెస్ కి వెళ్తుందోనని ఓర్వలేక కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పనులను అడ్డుకోవాలని చూస్తున్న బిజెపి నాయకులారా... మీ చౌకబారు రాజకీయాలు ఇక చెల్లవు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్ల కార్పొరేటర్లకు నిధులు కేటాయిస్తూ వీధి వీధి నా సుపరిపాలన అందిస్తుంటే, చూసి ఓర్వలేక గాలికి బాణాలు వేస్తూ, కాంట్రాక్టర్లతో కుంభకోణాలు చేశారంటూ నోటికొచ్చిన అబద్ధాలు చెబితే ఊరుకునేది లేదు. ఆధారాలు ఉంటే ధైర్యంగా బహిరంగ చర్చకు రండి, సవాలును స్వీకరించే మగాళ్లయి తే తేదీ, సమయం తెల్చండి, మేము సిద్ధం. మీరు ఎన్ని కుట్రలు చేసినా, ఎంతటి రాజకీయ కక్షసాధింపులకు పాల్పడినా... హనుమకొండ, కాజీపేట, వరంగల్ ప్రజలకు నిత్యం నరకం చూపిస్తున్న ఈ రాకపోకల సమస్యకు ముగింపు పలుకుతూ, అతి త్వరలోనే ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగానే కాజీపేట ఫాతిమా వంతెన ప్రారంభమై తీరుతుందని అన్నారు.

## గుడిహత్నూర్‌లో కాంగ్రెస్ సంఘటన్ శ్రీజన్ అభియాన్ సమావేశం

- **ఆగస్టు 15లోగా మండల కమిటీల ఏర్పాటు పూర్తి చేయాలి: డీసీసీ అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్**



**గుడిహత్నూర్, ఆగస్టు 4(జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "సంఘటన్ శ్రీజన్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో విస్తృత పర్యటన చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్, మాజీ ఎంపీ సోయం బాపురావు, బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్తో కలిసి గుడిహత్నూర్ మండల కేంద్రంలోని శివాలయం కళ్యాణ మండపంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ నూతన మండల కమిటీల నియామకంలో ఎలాంటి వర్గ విభేదాలకు తావులేకుండా, సామాజిక న్యాయాన్ని పాటిస్తూ పారదర్శకంగా కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి మండల కమిటీలో మండల అధ్యక్షుడితో పాటు మొత్తం 21 మంది సభ్యులు ఉండాలని, అందులో ఇద్దరు ఉపాధ్యక్షులు, నలుగురు ప్రధాన కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఉండేలా చూడాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కమిటీల ఏర్పాటు ప్రక్రియను ఆగస్టు 15లోగా పూర్తి చేయాలని, గ్రామ, బూత్ స్థాయి కమిటీలను కూడా ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజీద్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సెంట్రల్ ఫర్టిలైజర్ యాప్.. షాప్ డీలర్లతో అవగాహన సదస్సు

**మండల వ్యవసాయ అధికారి:యుగేందర్**



**కెరమెరి, ఆగస్టు4(జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం ఎరువుల పంపిణీని సెంట్రల్ ఫర్టిలైజర్ యాప్ ద్వారా అమలు చేయనున్నందున రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్స్ రిజిస్ట్రీ పూర్తి చేసి ఫార్మర్ ఐడీ పొందాలని మండల వ్యవసాయ అధికారి (ఏఈఓ) యుగేందర్ సూచించారు.మంగళవారం కేస్లాగూడ రైతు వేదికలో మండలంలోని పర్టిలైజర్ డీలర్ల తో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ తదితర ఎరువుల కొనుగోలు కోసం ఇకపై ఫార్మర్ ఐడీ తప్పనిసరి అవుతుందని తెలిపారు. మండలంలోని ఎరువుల విక్రయ కేంద్రాల్లో రైతులు ఫార్మర్ ఐడీ ఆధారంగానే ఎరువులు కొనుగోలు చేయాల్సి ఉంటుందని చెప్పారు.ఇప్పటికీ ఫార్మర్స్ రిజిస్ట్రీ పూర్తి చేయని రైతులు మీసేవా, సిఎస్సి కేంద్రాల్లో నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ఎరువుల కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి రైతు వెంటనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి ఏఈఓ తమ పరిధిలోని గ్రామాల్లో సెంట్రల్ ఫర్టిలైజర్ ఆప్ విధానంపై రైతులకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాము వెంకటేష్, సంధ్య, శ్వేత తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై కాడెద్దు మృతి

**దేవరుప్పుల, ఆగస్టు 4 (జనం సాక్షి):** దేవరుప్పుల మండలం రాంబోజీగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. రైతు మేడ నర్సయ్యకు చెందిన కాడెద్దు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. వ్యవసాయ పనులకు ఉపయోగపడే కాడెద్దును కోల్పోవడంతో రైతు నర్సయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక

పాలకుర్తి, ఆగస్టు 04 (జనంసాక్షి) తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన మండల కమిటి ఎన్నికైంది. మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరనలో ఆ సంఘం నూతన కమిటి ఎన్నికైంది. మండల అధ్యక్షుడుగా ఎడవెల్లి కుమార్, ఉపాధ్యక్షులుగా పిట్టల సత్తయ్య, దండెంపల్లి రాములు, ఈర్ల కర్రయ్య, వంగాల ఐలుమల్లు, గడ్డం సుమన్, ప్రధాన కార్యదర్శిగా గిరగాని యాకయ్య, కోశాధికారిగా ప్యారపు సోమయ్య, సహాయ కార్యదర్శులుగా బొంకూరి యాకయ్య, తప్ప యాకయ్యలు ఎన్నిక కాగా, గౌరవాధ్యక్షులుగా మామిండ్ల సోమయ్య, ఎడవెల్లి కొంరుమల్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎడవెల్లి కుమార్ మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల హక్కుల కోసం కృషి చేస్తానన్నారు. భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు.



## హైకోర్టు ఆదేశాలను అందరూ గౌరవించాలి



● ఎఫ్ డి ఓ శివకుమార్

**ఖానాపూర్ ఆగస్టు 04 (జనం సాక్షి) :** రిజర్వ్ ఫారెస్ట్ కు సంబంధించి హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అందరూ గౌరవించాలని ఫారెస్ట్ డివిజనల్ అధికారి శివకుమార్ అన్నారు. మంగళవారం స్థానిక ఫారెస్ట్ డివిజన్ అధికారి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అటవీ శాఖ పరిధిలోని భూములు అటవీశాఖ ఆధ్వర్యంలో సంరక్షించబడతాయని అన్నారు. ఎవరైనా అటవీశాఖ భూములను వినియోగించాలంటే దానికి సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారులను సంప్రదించి సరిపడా అనుమతులు పొందాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, రోడ్డులు నిర్మించడం, బోర్లు వేయడం, సాగు చేయడం లాంటివి చేయాలనుకుంటే సంబంధిత శాఖ అధికారులు సంప్రదించి సరియైన అనుమతులు పొందిన తర్వాతనే వినియోగించుకోవాలని సూచించారు. అటవి భూములలోకి ట్రాక్టర్ల ద్వారా ఫ్లవ్ చేయడం సరికాదని అన్నారు. ట్రాక్టర్ యజమానులకు ఇదివరకే హైకోర్టు ఆదేశాలను అనుసరించి అటవీలోకి ప్రవేశించకూడదని నోటీసులు జారీ చేశామని వివరించారు. ప్రజలు అటవీశాఖ అధికారులను సంప్రదించి అవసరమైన సమాచారాన్ని పొందాలని కోరారు. ఎలాంటి అనుమతులు లేకుండా హైకోర్టు ఆదేశాలను ధిక్కరించకూడదని ఈ సందర్భంగా ఆయన వివరించారు. హైకోర్టు ఆదేశాలను అనుసరించి అటవీ సంరక్షణలో భాగంగా అటవీశాఖ పరిధిలో అధికారులు మసులుకుంటారని అన్నారు.

## చిన్నమాడూర్‌కు ఆర్టీసీ బస్సు సర్వీసు పునరుద్ధరించండి

**సర్పంచ్ మైదం జోగేశ్వర్ వినతి**

**దేవరుప్పుల ఆగస్టు 4 (జనం సాక్షి) :** దేవరుప్పుల మండలం చిన్నమాడూర్ గ్రామానికి ప్రతిరోజు ఉదయం 10:30 గంటలకు వచ్చే ఆర్టీసీ బస్సు సర్వీసు నిలిపివేయడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు జనగామ ఆర్టీసీ డిపోను సందర్శించి డిపో అసిస్టెంట్ మేనేజర్ ఎస్.కె. హుస్సేన్‌ను కలిసి బస్సు సర్వీసులను వెంటనే పునఃప్రారంభించాలని కోరారు.

విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు, మహిళలు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని యథావిధిగా బస్సు సర్వీసు నడపాలని విజ్ఞప్తి చేశారు.

# జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు

● గ్రామాల్లో విరివిగా మొబైల్ వ్యాన్ లో ప్రచారం



**కాటారం ఆగస్టు 4( జనం సాక్షి ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్ ఉపయోగించి కాటారం సెంటర్ మరియు గ్రామ పంచాయతీ, ఇబ్రహీంపల్లి, చింతకానీ, గొర్లకుంట,మాదారం, మహాముత్తారం గ్రామాల్లో న్యాయ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుప్పాల శ్రీనివాస్, ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం పొందగోరెవారు, కోర్టు కేసుల్లో చిక్కి ఇబ్బందులు పడేవారు, న్యాయాన్ని పొందలేని నిస్సహాయులు, ప్రామిసరి నోట్ వివాదాలు, కుటుంబ వివాదాలు, సివిల్ కేసులు, మరియె ఇతర కేసుల్లో చిక్కుకొని ఇబ్బందులు పడేవారు జిల్లా న్యాయ సేవధికార సంస్థను సంప్రదించాలని తెలిపారు. డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. అక్షయ, ప్యానెల్ లాయర్ పొరానంది సురేందర్, సూపరింటెండెంట్ రఘురామ్ లు మాట్లాడుతూ కేసుల్లో రాజీ మార్గాన్ని పాటించాలని, కేసులు పరిష్కారం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వివాదాలు లేని సోదరా భావంతో జీవించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాటారం ఆర్. డి. ఓ రవీందర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ జీ. నవీన్ రెడ్డి, సర్పంచ్ పంతకాని సడవలి, ఇబ్రహీంపల్లి సర్పంచ్ సరోజన, చింతకాని సర్పంచ్ పద్మ, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది అంబాల దేవేందర్, కే. వెంకటేష్, ఎమ్. రాజ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్ లింగమళ్ళ రమాదేవి, కిరణ్ దితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతో జ్ఞానం మెరుగు

● విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకాల బహుకరణ




**మంగపేట ఆగస్టు 04(జనంసాక్షి) :** మండలంలోని కొత్త బెస్త గూడెం ఎంపీయూపీఎస్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం అమెరికా నివాసి జాస్తి శివరామకృష్ణ గ్రంథాలయ పుస్తకాలను బహూకరించారు. పుట్టిన దేశంలోని విద్యార్థులకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఆయన 'ఉన్నవ డాట్ కామ్' అనే స్వచ్ఛంద సేవా సంస్థను నిర్వహిస్తున్నారు.

ఈ సంస్థ ద్వారా పాఠశాల విద్యార్థులకు పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని అందించాలనే ఉద్దేశంతో.. ఆయన మేనమామ గంటా భగీరథుడు ద్వారా పాఠశాలకు ఈ గ్రంథాలయ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ప్రధానోపాధ్యాయులు చందా భద్రయ్య మాట్లాడుతూ.. పుస్తకాలను అందజేసిన జాస్తి శివరామకృష్ణకు, వారి ప్రతినిధి గంటా భగీరథులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు గ్రంథాలయ పుస్తకాలను సద్వినియోగం చేసుకునేలా ప్రతిరోజూ అందుబాటులో ఉంచి, వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీయూపీఎస్ ఆకినపల్లి మల్లారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోదెబోయిన నరసింహారావు, పాఠశాల ఉపాధ్యాయులు కొమరం శ్రీనివాసరావు, సంధ్యారాణి, దామోదర్, అంగన్‌వాడీ టీచర్ సరోజన తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శ



**పెద్దవంగర ఆగస్టు 04(జనం సాక్షి )** కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండలం లో కొరిపల్లి గ్రామ చెందిన సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రంగు మురళి,తల్లి రంగు వినోద, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది వారి చిత్రపటానికి నివాళులర్పించారు యశస్విని రెడ్డి, వారి కుటుంబ సభ్యులను పరావ ర్శించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రంగు మురళి, కుటుంబ సభ్యు లకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజే శారు. కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ తాము ఎల్లప్పుడూ కుటుంబా నికి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. వారి వెంట. పొడిశెట్టి సైదులు, దుంపల శ్యామ్,బానోతు గోపాల్, బానోత్ సోమన్న, సీతారాం నాయక్, జాటోత్ వెంకన్న, సతీష్, నరేష్, శ్రీనివాస్, వేణు, తదితరులు ఉన్నారు..



## శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన పల్లా సుందర్ రాంరెడ్డి

పాలకుర్తి. ఆగస్టు 04 (జనంసాక్షి) పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన మాజీ జడ్పీటీసీ, జిల్లా జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్నూరి శ్రీనివాస్ రావు తల్లి పుస్నూరి ప్రమీల అనారోగ్యంతో మృతిచెందగా, విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మంగళవారం శ్రీనివాసరావు నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి. తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమీలమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు బానోత్ మహేందర్ నాయక్. దొంతమల్ల గణేష్. నాగరాజు నాయక్. తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త

**జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్**



**మహబూబాబాద్,ఆగస్టు 04(జనం సాక్షి):** ఉచిత చేప, రొయ్య పిల్లల పంపిణీ కోసం 2026-2027 ఏడాదికిగాను రూ.116 కోట్లు మంజూరు చేసిన ప్రజా ప్రభుత్వం. మత్స్యకారుల సంక్షేమం కోసం నిధులు మంజూరు చేసి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ధన్యవాదములు తెలిపిన మంత్రి వాకిటి శ్రీహరి. మంత్రి వాకిటి శ్రీహరి కృషితో నిధులు మంజూరుకావడంపట్ల హర్షం వ్యక్తం చేస్తున్న మత్స్యకార సహకార సంఘాలు, మత్స్యకారులు. మహబూబాబాద్ జిల్లాలో మొత్తం చేప పిల్లల మంజూరి నాలుగు కోట్ల 12 లక్షల జిల్లాలో 240 చెరువులు కుంటలు 209మత్స్య సొసైటీ లు 15000వేల పై సభ్యులు ఉన్నా ఈ జిల్లా లో మత్స్యకారులకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని ఉచిత చేప పిల్లల వలన ఆర్థికంగా వారి యొక్క కుటుంబాలు బలోపేతం అనే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సర్వతో ఈ యొక్క ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని అమలు పరచడం జిల్లాలో ఎంతో మేలు జరుగుతుంది ఆశిస్తున్నారు. జిల్లాలో జరగబోయే ఉచిత చేప పిల్లల బాగా మత్స్యకార సొసైటీ సంఘ బాధ్యతలు ప్రతి ఒక్కరు వచ్చిన చేపల్ని పరీక్షించి నాణ్యమైనవి చెరువులలో పోసుకోవాల్సిందిగా తెలియపరచడమైనదన్నారు.